
వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శుక్రవారం 28, జులై, 2023 | 16 పేజీలు


## ములుగుజిల్లాలో రికార్డుస్థాయి

# వర్షపాతం



- లక్ష్మీదేవిపేటలో 650మి.మీగా నమోదు
- 27యేళ్ళ తర్వాత ఆస్థాయిలోవర్షపాతం
- వెంకటాపూర్, ఏటూర్‌నాగారం మండలాల్లో పలువురు గల్లంతు
- ఒకరు మృతి... మిగతావారి కోసం గాలింపు
- రంగంలోకి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు

# జల ప్రళయం


2 లో..




- మోరంచవాగు ఉధృతికి నీట మునిగిన గ్రామం
- తలదాచుకుని ప్రాణాలు కాపాడుకున్న గ్రామస్తులు
- వరదల్లో చిక్కుకున్న బొగ్గు లారీలు
- గ్రామస్తులను కాపాడిన హెలికాప్టర్‌లు
- పునరావాస కేంద్రాలకు 200 మంది తరలింపు
- బాధితులకు త్రాగునీరు, ఆహారం పంపిణీ
- పర్యవేక్షించిన ఎంఎల్ఎ, కలెక్టర్, ఎస్పీ
- పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మోరంచవాగు ఉప్పోంగటంతో భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామం గురువారం తెల్లవారుజాము నుండి నీటమునిగింది. రేగోండ మండలం బాగీర్ధిపేట, గణపురం మండలం బుద్దారం తదితర గ్రామాలకు చెందిన వరద నీరు గణపసముద్రం చెరువులోకి భారీగా వచ్చి చేరటంతో ఒక్క సారిగా నిండిన చెరువు వలుగు రూపంలో వరద వచ్చింది. దీంతో మోరంచవాగు పరవళ్లు తొక్కగా దీని పర్యావసానంగా మోరంచపల్లి గ్రామం నీటమునిగింది. దీంతో సుమారు 300 కుటుంబాలు బుధవారం రాత్రి నుండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకటం కోసం ఇంటి పైకప్పు, స్లాబ్‌లు, చెట్లపై తలదాచుకున్నారు. పశువులు సైతం నీటిలో చిక్కుకున్నాయి. వరద నీరు భూపాలపల్లి..గణపురం క్రాస్ ప్రధాన రోడ్డులో అధికంగా ప్రవహించినందున బొగ్గు లారీలు సుమారు 15 మోరంచపల్లి సమీపంలో నీట చిక్కుకున్నాయి. లారీలలో సైతం నీరు వచ్చి చేరటంతో తమ ప్రాణాలు రక్షించాలని లారీ డ్రైవర్‌లు, క్లీనర్‌లు అర్తనాధాలు పెట్టారు.

## మారేడు గొండ చెరువుకు గండ్లు

- తీవ్రంగా నష్టపోయిన రైతులు
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గల్లంతు
- ఒకరి శవం లభ్యం, ఇద్దరి కోసం గాలింపు
- రెండు వేల ఎకరాల పంట పొల్లాలో నష్టం
- పంట పొల్లాల్లో పేరుకుపోయిన ఇసుక మేటలు
- కిలోమీటర్ మేర రోడ్డు ధ్వంసం, స్తంభించిన రాకపోకలు
- పంట నష్టం, గండ్లుపూడ్చివేత, రోడ్డు ఏర్పాటుకు రూ. 10 కోట్లు ?

## సీతక్క కన్నీరు

హెలికాప్టర్ అడిగిన ఇవ్వలేదని ఆవేదన



### జలదిగ్బంధంలో చిక్కుకున్న ఆరుగురు కూలీలు

# రక్షించిన హెలికాప్టర్

- ఊపిరి పీల్చుకున్న కూలీలు
- తెగిన కల్వర్టులు, చెరువులు, గల్లంతైన రెండు దుక్కిటెద్దులు
- జలదిగ్బంధంలో వెంచరామి, కురుమపల్లి
- గ్రామాల మధ్య నిలియిపోయిన రాకపోకలు
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు
- మత్తళ్లలో పరవాళ్లు తొక్కుతున్న చెరువులు, కుంటలు



# జల ప్రళయం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విషయం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా గురువారం ఉదయం తమ వాహనంలో మోరంచపల్లి సమీపంకు వెళ్లి పరిస్థితిని సమీక్షించి ఉన్నతాధికారులకు వివరించారు. క్యాంపు కార్యాలయం నుండి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మోరంచవాగు ఉదృతి మూలంగా గ్రామం నీటిమయం అయిందని తెలుసుకుని హుటాహుటిన గ్రామ పరిసరాలకు చేరుకున్నారు. వరద ఉదృతిలో గ్రామస్తులు చిక్కుకోగా కంటతడి పెట్టారు. ఈవిషయంను తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్‌కు ఫోన్‌లో మాట్లాడి సహాయ చర్యలను ముమ్మరం చేయాలని కోరారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించటం కోసం హెలికాప్టర్‌లను పంపాలని కోరారు. మోరంచపల్లి గ్రామంలో వరదనీరు చేరినందున పోలీసు, రెవిన్యూ, సింగరేణి రెస్క్యూ, మున్సిపల్, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు శ్రమించి నీటి పడవలను తెప్పించిన అధికార యంత్రాంగం సుమారు 200 మంది గ్రామస్తులను కర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అదే విధంగా హెలికాప్టర్‌ల సహాయంతో వరద నీటిలో చిక్కుకున్న వారిని రక్షించి పునరావాస కేంద్రాలకు తరలించారు. అక్కడ వారికి త్రాగునీరు, ఆహార ప్యాకెట్‌లను అందజేశారు. ప్రాథమిక చికిత్స కోసం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డులో వెల్లంపల్లి గ్రామానికి చెందిన జోగు సంజీవయ్య అనే కార్మికుడు పని కోసం పిల్లోనిపల్లి మూలమలుపు వద్ద నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో సైడ్ కాల్వలో పడి కొట్టుకుపోయి మోరిలో ఇరుక్కొని మరణించగా గ్రామస్తులు జేసిబి సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మోరంచపల్లి గ్రామానికి చెందిన గొర్రె ఓదిరెడ్డి, వజ్రమణి దంపతులు వరదలో కొట్టుకుపోగా సురక్షితంగా బయటపడ్డారు. కాగా అదే గ్రామానికి చెందిన బతుకమ్మ ఆచూకీ తెలియటం లేదని గ్రామస్తులు తెలిపారు. భూపాలపల్లి సమీపంలోని గోదావరి పంపుహౌజ్ వద్ద అటవీ ప్రాంతం నుండి వచ్చిన వరద ఉదృతిలో రెండు కార్లు కొట్టుకుపోయాయి. వరదల నేపద్యంలో జిల్లా యంత్రాంగంకు సహకరించటం కోసం సీఎం కేసిఆర్ భూపాలపల్లి జిల్లాకు సెర్ప్ సీఈఓ పి గౌతమ్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారు. భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామం నీట మునిగిన విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర, జిల్లా అధికారులతో చర్చించి సహాయచర్యలను వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలోని కాటారం మండలం గంగారం గ్రామంలో మానేరు వాగులో రైతులు చిక్కుకు పోగా వారిని డ్రోన్ ద్వారా కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావులు గుర్తించి వారిని బోట్‌ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీంతో పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

### వరద ఉదృతిపై మంత్రి సమీక్ష...

మోరంచపల్లి గ్రామం వరదల్లో చిక్కుకున్న సంఘటనపై తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ జలదిగ్భందంలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలను తరలించాలని సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. వరదల్లో చిక్కువారిని ఎట్టి పరిస్థితుల్లో రక్షిస్తామని ఎటువంటి అధైర్యపడవద్దని కోరారు.

### ఫలించిన ఎంఎల్ఎ, కలెక్టర్, ఎస్పీ కృషి..

బుధవారం రాత్రి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పూర్తి స్థాయిలో జలమయం అయిన మోరంచపల్లి గ్రామంలోని బాధితులను, చిట్యాల మండలం నైన్‌పాక గ్రామానికి చెందిన ఆరుగురు మోరంచవాగులో చిక్కుకోగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కరుణాకర్‌లు సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకుపోగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నిరోదించారు. నాలుగు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించి వరదల్లో చిక్కుకున్న వారందరిని సురక్షిత ప్రాంతాలను తరలించారు.

## ములుగుజిల్లాలో రికార్డుస్థాయి వర్షపాతం

ప్రభాతవార్త ప్రతినిధి/ములుగుజిల్లా:

తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తుండగా ఇక్కడ నమోదౌతున్న వర్షపాతాలు పాత రికార్డులను గుర్తుచేస్తున్న పరిస్ధితి.రాష్ట్రంలోని ములుగుజిల్లాలో బుదవారంరాత్రి కురిసినవర్షం ఒక్కసారిగా గత చరిత్రను గుర్తుచేసుకునేలా చేసింది.జిల్లాలోని వెంకటాపూర్(రామప్ప) మండలంల లక్ష్మీదేవిపేటలో 650మిమీ వర్షపాతం నమోదైన నేపథ్యంలో వర్షపాతానికి సంబందించిన 27యేళ్ళ అరుదైన రికార్డును గుర్తుకు తెచ్చినట్లైంది. 1996 జూన్‌లో అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఆంద్రాలో ఉన్న కొయిదాలో 675మిమీ వర్షపాతం నమోదు అయినట్లుగా తెలుస్తోంది.ఆతర్వాత ఆస్దాయిలో మళ్ళీ ములుగుజిల్లాలో కురిసిన భారీ వర్షం జిల్లాను జలమయం చేసిందనే చెప్పాలి.వెంకటాపూర్ మండలంలో కురిసిన ఈ భారీ వర్షంకారణంగా అక్కడ అనేక చెరువులు కుంటలు ప్రమాదస్దాయిని ప్రవహిస్తూ భయాందోళనకి గురిచేస్తున్నాయి.గురువారం ఈమండలంలోని బూరుగుపేట వద్దఉన్న మారేడుగోండ చెరువుకి గండి పడటంతో ఆ వరద ఉదృతికి బండ్లసారయ్యఇళ్ళు కొట్టుకొనిపోగా ఆఇంట్లో ఉన్న ముగ్గురు గల్లంతైయ్యారు.గల్లంతైన వారిలో బండ్లసారయ్య మృతిచెందగా మరోఇద్దరి కోసం గాలింపుచర్యలు చేపడుతున్నారు.కాగా ఏటూర్‌నాగారం మండలంలో కొండాయి గ్రామం సైతం జలదిగ్భందనంలో చిక్కుకుంది.ఆ గ్రామంలో సుమారు 70మంది ఇళ్ళపైకి ఎక్కి సహాయం కోసం ఎదురు చూస్తుండగా,మరికొందరు గల్లంతు అయ్యారని సమచారం.వారిలో ఏడుగురు ఆచూకీ తెలియడంలేదని తెలస్తోంది.అయితే భాదితులను ఆదుకునే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపింది.ఏటూర్‌నాగారం మండలంలోని మలియాల గ్రామంలోకూడా అక్కడి ప్రజలు ఒకేసారి వరదరావడంలో బయటకువెళ్ళేపరిస్దితిలేక గ్రామంలోని భవనాలు ఎక్కి సహాయంకోసం ఎదురుచూస్తున్నారని సమచారం.జిల్లాలో రికార్డుస్దాయిలో కురుస్తున్న వర్షాల కారణంగా అనేకప్రాంతాలు బాహ్యాప్రపంచానికి దూరంగా జలదిగ్బంధనంలో చిక్కుకొన్నాయి.తాడ్వాయి మండలంలో మేడారం జలమయమైంది.సమ్మక్క సార్లమ్మ ఆలయప్రాంగణంలోకి వరదనీరు చేరుకొని గద్దెలను తాకింది..గురువారం సాయంత్రానికి అక్కడ వరద కొంతతగ్గుముఖం పట్టినట్లుగా అనిపించినప్పటిన్టకీ మరో 48గంటలు భారీ వర్షాలు ఉన్నాయనే వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగానే ఉండాలని ప్రజలకు సూచనలు ఇస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఏటూర్‌నాగారం నుండి వరంగల్ వెళ్ళే పలు రహదారులు తెగిపోయి రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. మంగపేట, ఏటూర్‌నాగారం, పసర వెంకటాపురం, వాజేడు, వెంకటాపూర్ తదితర ప్రాంతాల్లో రోడ్డు కోతకుగురైయ్యాయి. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాల నేపధ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకునే క్రమంలో అటు జిల్లా కలెక్టర్ ఇటు జిల్లా ఎస్పీలు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తంచేస్తూ సహాయకచర్యల్లో నిమగ్నమైయ్యారు.వరదముంపు ప్రాంతాల్లో ములుగు ఎంఎల్ఏ సీతక్క పర్యటిస్తూ భాదితుల బాగోగులు తెలుసుకుంటున్నారు.

### సమీక్షిస్తున్న మంత్రులు:

జిల్లాలో వరద పరిస్దితులపై మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ సత్యవతిరాథోడ్‌లు జిల్లా కలెక్టర్,ఎస్పీలతో సమీక్షిస్తున్నారు.వరద ఉదృతిపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ప్రాణనష్టంవాటిల్లకుండా చర్యలుతీసుకోవాలని సూచించారు. పార్లమెంట్ వర్షాకాలసమావేశాల్లో ఉన్న మహబూబాబాద్ ఎంపి మాలోతుకవిత భారీవర్షాలు, వరదలు దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడుతూ సూచనలు చేస్తున్నారు. కాగా వరదప్రభావితజిల్లాలో సహాయకచర్యల్లో జిల్లాయంత్రానికి సహకరించే దిశగాప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంలో భాగంగా ములుగుజిల్లా ప్రత్యేక అధికారిగా గతంలో ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన కృష్ణఆదిత్యను నియమించారు.

## జలదిగ్బంధంలో చిక్కుకున్న ఆరుగురు కూలీలను రక్షించిన హెలిక్యాప్టర్

చిట్యాల, జూలై 27, ప్రభాతవార్త:

మోరంచవాగు బ్రిడ్జి నిర్మించడానికి వచ్చిన అస్సాం, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ఆరుగురు కూలీలను అధికారులు అప్రమత్తం చేయకపోవడం వల్ల మోరంచవాగులో జలదిగ్బంధంలో చిక్కుకొని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జేసిబి బకెట్‌పై ఎక్కి ఆపన్న హస్తం కోసం ఎదురు చూశారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కరుణాకర్ పరిస్థితిని ప్రభుత్వానికి చేరవేశారు. రక్షణ శాఖకు చెందిన రెండు హెలిక్యాప్టర్ల సహాయంతో కూలీలను రక్షించారు. మోరంచవాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల వెంచరామి, కుర్మపల్లి గ్రామాలు జలదిగ్బంధంలో కూరుకుపోయాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న మోరంచవాగుపై గత వేసవిలో 5.12.2022న మోరంచ వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు పనులను ప్రారంభించారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణ పనులు చేయడానికి అస్సాం రాష్ట్రం థిస్ కియా జిల్లాకు చెందిన బికే హురంగ్, బిపిన్ హురాన్, ఘానో, ఉత్తమ్, మున్నా, జార్ఖండ్‌కు చెందిన రోహిత్‌లు వచ్చారు. మోరంచ సమీపంలో గుడిసెలు వేసుకొని పనులు చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కొంతయంది కూలీలు సురక్షిత ప్రాంతానికి వెళ్లగా గురువారం ఆరుగురు కూలీలు వరదలో చిక్కుకున్నారు. నీటి ఉధృతి అధికంగా రావడంతో కూలీలు జలదిగ్బంధంలో ఇరుక్కున్నారు. చేసేదేమి లేక జేసిబి బకెట్‌పై ఎక్కి బిక్కుబిక్కుమంటూ సహాయం కోసం అర్ధనాధాలు చేశారు. విషయం తెలుసుకున్నా జడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ తొట్ల లక్ష్మీ-ఐలయ్య, ఎస్ఐ రమేష్‌లు, ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, జిల్లా అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే సంఘటనను ప్రభుత్వానికి నివేదించారు. స్పందించిన సిఎం కేసిఆర్ కూలీలను రక్షించేందుకు రక్షణశాఖకు చెందిన రెండు హెలిక్యాప్టర్లను జిల్లా కేంద్రానికి పంపించారు. సంఘటన స్థలానికి చేరుకున్న హెలిక్యాప్టర్‌లలో కూలీలను సురక్షితంగా హన్మకొండకు తరలించారు. దీంతో కూలీలు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిఇలా ఉండగా భీష్మనగర్‌కు చెందిన గాలిబు కొమురయ్య దుక్కిటెద్దులు రెండు గల్లంతయ్యాయి. జడల్‌పేట గ్రామానికి చెందిన భయగాని తిరుపతి పెంకుటిల్లు కూలిపోయిందని సర్పంచ్ తెలిపారు. రేగొండ మండలం కాకర్లపల్లి పదెదన చెరువు, ఎల్లేటి రామయ్యపల్లి చెరువులు తెగిపోయాయి. పెద్ద చెరువు తెగిపోవడం వల్ల వెంకటేశ్వర్లపల్లి గ్రామాన్ని చెరువు నీరునీట ముంచింది. మండలకేంద్రంలోని మోడల్ హైస్కూల్ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు పూర్తిగా ధ్వంసమై మండలకేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. చలివాగు తీవ్ర ఉగ్రరూపం దాల్చడంతో నీరు మండలకేంద్రంలోని మామిడికుంట చెరువుకు దట్టింది. నవాబుపేట గ్రామ స్మశాన వాటిక, డంపింగ్ యార్డు, నర్సరీలు నీటమునిగాయి. చిట్యాల మండలం చుట్టూ చలివాగు, మోరంచ, మానేరు వాగులు తీవ్ర ఉగ్రరూపం దాల్చి ప్రవహించాయి. మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రహరీగోడ కూలిపోయింది. దీంతో గ్రామాలు, ప్రజలు అతలాకుతలం అయ్యారు. తెగిన కల్వర్టులను మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సీతక్క కన్నీరు

ములుగు, ప్రభాతవార్త :

ములుగు ఎమ్మెల్యే సీతక్క కన్నీరు పెట్టారు. ఏటురునాగారం ప్రాంతంలో వాగులు పొంగి, చెరువులు తెగి ఇప్పటికే ఆరుగురు గల్లంతైనట్లు సమాచారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జలవలయంలో చిక్కుకున్న ఏటురునాగారం ప్రాంత ప్రజలను కాపాడుకోవటానికి హెలికాప్టర్ కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన ఎటువంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మారేడు గొండ చెరువుకు గండ్లు

ములుగు, జూలై 27, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని మారేడు గొండ చెరువు (బూర్గుపేట చెరువు) కట్టకు మూడు చోట్ల గండ్లు పడ్డాయి. కట్టకు పడిన గండి కారణంగా వచ్చిన వరద నీరు బూర్గుపేట గ్రామంలోని ఒకరి ఇంట్లోకి చేరి ఇల్లు కొట్టుకుపోవడంతో పాటు ఆ ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో ఒకరి మృతదేహం లభ్యంకాగా మిగతా ఇద్దరు ఆచూకి దొరకలేదు. ఈ భయానక సంఘటనతో సుమారు పది గ్రామాల ప్రజలు భయాందోళనలో కాలం వెళ్లదీస్తున్నారు. కట్టకు పడ్డ గండ్ల కారణంగా చెరువులోని వరద నీరు బయటకు వచ్చి రెండు వేల ఎకరాల్లో పంట నష్టం జరుగగా పంట పొలాల ఆనవాలు, హద్దులు లేకుండా పోయి, ఇసుక మేటలు వేశాయి. వివరాలలోకి వెళితే.., వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి బుధవారం ఉదయం నుండి మత్తడి పడుతుంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి కురిసిన ఏకధాటి కుండపోత వర్షంతో చెరువులోకి ఊహించని రీతిలో వరద నీరు చేరి చెరువు కట్టపై నుండి వరద ఎక్కి పారింది. దీనితో పలుచోట్ల కట్ట కోతకు గురైంది. మొత్తం మూడు చోట్ల భారీ గండ్లు పడి నీరంతా బయటకు వెళ్లి పోయింది. రోడ్డు సుమారు కిలో మీటర్ దూరం పూర్తిగా ధ్వంసమై ఆనవాళ్ల కనిపించకుండా పోయి మూడు చోట్ల కనీసం నడవడానికి వీల్లేకుండా లోతైన గుంతలు పడి ఉన్నాయి. రోడ్డు వెంట బూర్గుపేటకు వేసిన కొత్త విద్యుత్ లైన్‌కు చెందిన విద్యుత్ స్థంభాలు విరిగిపడ్డాయి. ఈ సంఘటనకు రాత్రంతా కురిసిన అతిభారీ వర్షంతో వరద నీరు ఊహించని రీతిలో వచ్చి చేరడం ఒక కారణంగా కాగా చేపలు బయటకు పోకుండా మత్తడి వద్ద ఏర్పాటు చేసిన జాలీ కారణంగా చెరువులోకి వచ్చిన నీరు బయటకు పోలేక కట్టతెగడానికి మరో కారణంగా పలువురు పేర్కొంటున్నారు. చెరువు ముందున్న అటవీ ప్రాతం నుండి వచ్చిన వరద నీటితో నిండిన చెరువు సుమారు రాత్రి 12 గంటల ప్రాంతంలో బూర్గుపేట గ్రామంలోకి వెళ్లే రోడ్డు ప్రక్కన ఉన్న బియ్యం గండి వద్ద వరద నీరు ఎక్కిపారి కట్ట మొదటగా తెగినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇక్కడ తెగిన వరద నీరు కట్టవెనుక భాగంలో లక్ష్మీదేవిపేట వైపు వెళ్లే రోడ్డు ప్రక్కన నిర్మించుకున్న ఇంట్లోకి ఒకేసారి వెళ్లడంతో ఆ ఇంట్లో నిద్రిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన భార్యా భర్తలు, ఒక వృద్ధురాలు వరదలో కొట్టుకుపోయారు. ఇంటి యజమాని బండ సారయ్య మృత దేహం ఉదయాన్నే సమీపంలో దొరకగా మిగతా



ఇద్దరి వరద నీటిలో కొట్టుకుపోయారు. వారి కోసం గ్రామస్థులు, బంధువులు గాలించినప్పటికీ ఆచూకి లభ్యం కాలేదు. విషయం తెలుసుకున్న మారేడు గొండ చెరువు ఆయకట్టు రైతులు అక్కడికి చేరుకొని పరిస్థితిని చూసి తీవ్ర ఆవేదన చెందారు. పంట నష్ట పరిహారం, కట్ట మరమ్మతులు, రోడ్డు మరమ్మతులకు సుమారు రూ. 10 కోట్లు అవసరం కావచ్చునని స్థానికులు అంచనా వేస్తున్నారు. కాగా మారేడు గొండ చెరువుకు గండిపడి నీరంత వెళ్లిపోగా, మత్స్యకారులు పెంచుకున్న చేపలు బయటకు వెళ్లిపోయి సుమారు రూ. 50 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగినట్లు మత్స్యకారులు తెలిపారు. చేపలు సైజు పెద్దగా రావాలని వేసవిలో మత్స్యకారులు చేపలు పట్టకుండా అలాగే వదిలి పెట్టి వచ్చే సంవత్సరం సైజు పెద్దగా వస్తే ఎక్కువ ఆదాయం వస్తుందని అనుకున్నారు.

### ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంది : గోవింద్ నాయక్

మారేడు గొండ చెరువుకు గండి పడి ఒకరు మరణించి, ఇద్దరు గల్లంతు కావడం, రైతులు పంట నష్టపోవడం విచారకరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్ అన్నారు. మారేడు గొండ చెరువు వద్దకు చేరుకొని ఆయన అక్కడి పరిస్థితిని పరిశీలించి, స్థానిక రైతులతో మాట్లాడారు. చెరువు కట్ట, రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో పాటు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, బిఆర్ఎస్ నాయకులు తండ రమేష్, బుర్ర సమ్మయ్య, బుల్లెట్ ఒదెలు, పత్రి దశరథం, ఆదిరెడ్డి, అంతటి రాము, రాజ్ కుమార్, నర్సింగాపూర్ సర్పంచ్ పోలం లక్ష్మయ్య, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమార్ స్వామి, గట్టు శ్రీనివాస్, కామ సదానందం, దాసరి రమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కొందాం

- ఎడతెరిపి లేకుండు కురుస్తున్న వర్షాలకు వరంగల్లు అస్తవ్యస్తం
- జలద్రిగ్బంధంలో పూర్తిగా మునిగిన 30కి పైగా కాలనీలు
- ముపు ప్రాంతాల్లో పర్యటించిన మేయర్, ఎమ్మెల్యే, కమీషనర్
- సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ నగర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు నగరం అంతా అస్తవ్యస్థంగా మారింది. తాజాగా కురుస్తున్న వర్షాలతో వరంగల్‌లోని పలు లోతట్లు ప్రాంతాలు పూర్తిగా జలద్రిగ్బంధంలో చిక్కుకు న్నాయి. ఇప్పటికే జలద్రిగ్బందంలో చిక్కుకున్న ఎన్టీఆర్‌నగర్, బృందావన్‌కాలనీ, సాయినగర్, మ్రిరివెంకటయ్యకాలనీ, రామ్‌నాథ్‌పురి, కొత్తవాడ, శివనగర్, ఏకశీలనగర్, పెరుగువాడ, వివేకానందకాలనీ, బిఆర్‌నగర్, ఎస్సా ర్‌నగర్, వరంగల్ నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యేసరికి జనజీవనం స్థంబించింది. పలు డివిజన్లలోని ముంపుకు గురైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను ట్రాక్టర్లు, బొట్ల సహాయంతో పున ర్రావాస కేంద్రా లకు తరళిస్తున్నారు. భారీగా కురుస్తున్న వర్షాలతో వరంగల్ నగర అనేక కాలనీలు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా ఇంటి బయట ఉన్న కార్లు వాహనాలు నీటిలో తేలుతూ ఉండగా అలాగే ఇళ్లఓలకి వరద నీరు రావడంతో జన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత వరంగల్ నగరంలో దాదాపు 30కి పైగా కాలనీలు పూర్తిగా జలద్రిగ్బంధంలో చిక్కు ఉన్నాయి. వరంగల్లోని డీకేనగర్, ఎస్సా ర్‌నగర్, అండర్ రైల్వే గేట్ ఎన్జీఆర్ నగర్, బృందావన్ కాలనీ, హంటర్‌రోడ్డులోని పలు కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. వరంగల్ అస్త్వవ్యస్థమైన ముంపు ప్రాంతాలను కాలనీలను నగర మేయర్ తూర్పు ఎమ్మెల్యే ప్రభుత్వ యంత్రాంగం పరిస్థితులను పరిశీలించారు. అంతేకాకుండా బీఆర్‌నగర్‌లో భారీ వరద కారణంగా నడుము లోతు ఉన్న వరద నీటి తానే స్వయంగా వెళ్లి చుకుకుపోయిన యువకులను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సాహసోపేతంగా సిబ్బందితో కలిసి కాపాడి సురక్షిత ప్రాంతానికి తరళించారు. కాలనీలలో వరద నీరు చేరుకోవడంతో మధురనగర్ కాలనీ, వివేకనంద కాలనీ, సాయిగణేష్‌కాలనీ, శాంతినగర్ ప్రాంతాలు కూడా నీట మునిగాయి. నగరంలోని లోతట్లు ప్రాంతాలను నీటమునిగిన 30కి పైగా కాలనీలు ముంపు ప్రాంగాల్లో నగర మేయర్ ఎమ్మెల్యే నరేందర్ స్థానిక కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పునరావా కేంద్రాలకు బాదితుల తరళింపు అందరికి పునరావాసం కల్పించి, మౌళిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్థానిక పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలు బల్దియా అధికారులు సిబ్బంది, రెస్క్యూటీం వరద సహాయక బృందాలు డివిజన్లలోని స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుండపోత వాన,గతంలో ఎపుడూ లేని విదంగా అధిక వర్షం



నడికూడ,ప్రభాతవార్త: గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గతంలో ఎన్నడూ చూడని విదంగా అధిక వర్షపాతం నమోదయ్యాయని ప్రజలు వాపోతుతున్నారు.బుదవారం సాయం త్రం నుండి మొదలై రాత్రంగా కుండపోతగా కురవడంతో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అయ్యారు.ఎవరూ ఇంట్లో నుండి బయటకు రాలేని పరిస్తితి నెలకొంది.అత్యవసరమైతేనే భయటకు రావాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు,ప్రజాప్రతినిదులు హెచ్చ రిస్తున్నారు. నడికూడ మండలంలో రెండు రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలకు చెరువులకు మత్తల్లు పడుతున్నాయి.వాగులు పొంగి పొర్లుతున్నాయి.కొన్ని చోట్ల చిన్న చిన్న కల్వర్టులు కూడా దాటనివ్వని పరిస్థితి నెలకొంది.ఎక్కడికక్కడ రోడ్లన్ని ద్వంసం అయ్యాయి.రోడ్లన్ని బ్లాక్ అయ్యాయి. మండలం లోని కొన్ని గ్రామాలలో చెరువు కట్టల మీద నుండి నీరు పోవడంతో కట్టలు తెగే ప్రమాదకంగా మారుతున్నాయి.మండల పరిదిలో ఉన్న కంఠాత్మకూర్ వాగు వలన రాకపోకల బంద్ అయ్యాయి.నడికూడ మండల కేంద్రం నుండి పోతునటవాగు మునుపెన్నడూ చూడని విదంగా పోతున్నదని గ్రామస్తులు సైతం అశ్చర్యపోతున్నారు.బ్రిడ్జి మీదుగా పోవడం ఇదే మొదటి సారని గ్రామాల్లోని ప్రజలు వాగును చూడడానికి వెళ్తున్నారు.అదే విదంగా నార్లాపూర్ గ్రామంలో వాగు ఉదృతికి వాగు పక్కన ఉన్న ఇండ్లలోకి నీరు చేరి ఇండ్లన్ని నీట మునిగాయి. గ్రామ చెరువు ప్రమాదకరంగా మారండంతో ప్రజలు భయంతో వనికిపోతున్నారు.నడికూడ ఎమ్మార్వో మహేందర్ మరియు సిబ్బంది మండలంలో ముంపు ప్రాంతాలను పరిశీలిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు.గ్రామంలోని చెరువు తెగే ప్రమాదం ఉందని కట్టకు గండి పెట్టి నీటిని కిందకు వదలడం జరిగిందని ఎమ్మార్వో మహేందర్ తెలిపారు.నార్లాపూర్ గ్రామంలో ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ ఉన్నామని చెబుతున్నారు.నార్లాపూర్ గ్రామంలో ముంపు ప్రాంతాల వారికి ప్రత్యామ్నాయ వసతి ఏర్పాటు చేశామని తెలిపారు.ఇంకా రెండు రోజులు అతి భారీ వర్షాలు ఉన్నాయని బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎలాంటి ఇబ్బం దులు తలెత్తినా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన మంత్రి



రాయపర్తి, జులై 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రెవిన్యూ అధికారి కార్యాలయాన్ని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో వరద ఉదృతి, మత్తడి పోస్తున్న చెరువుల పరిస్థితిపై తహసీల్దార్ కుసుమ సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై ప్రజా ప్రతినిదులు, అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కాయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ సంపత్‌నియామకం

పరకాల, జులై 27 ప్రభాతవార్త

కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(కాయ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీనియర్ మాస్టర్ మాడ సంపత్‌ను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. హన్మకొండకు చెందిన పాలకుర్తి పాపయ్యను అధ్యక్షులుగా పరకాలకు చెందిన క్రియేటీవ్ కరాటే డో మాస్టర్ బొట్ల స్వామి కోశాధికారిగా గడ్డం రాజు, సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి..నరేందర్ నియామక పత్రాలను అందజేశారు. వీరు రెండు సంవత్సరాల పాటు ఈ పదవులలో ఉంటారని తెలిపారు. జిల్లా పదవులు పరకాలకు రావడం క్రియేటివ్ కరాటేడో అధ్యక్ష కార్యదర్శులు సోదా రామకృష్ణ బండి సారంగపాణి అభినం దించారు.



# వరంగల్ వార్త

## ఓరుగల్లు నగరం భారీ వర్షాలతో ఆగమారం

ముందస్తు చర్యల్లో విఫలమైన యంత్రాంగం

- నగరంలో పర్యటించిన ప్రదీప్‌రావు



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ మహానగరంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడుగా నిన్న కురిసిన అతి భారీ వర్షానికి నగరంలోని చాలా ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. మోకాల్లు, నడుము భాగాల వరకు కాలనీలు వరద నీటితో మునిగిపోయి ఇండ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. నగరంలో ముంపుకు గురైన 35వ డివిజన్ శివశక్తినగర్, 33వ డివిజన్ పెరుకవాడ, శాంతినగర్, 19వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతాలను బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విపత్తుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వం, బల్దియా అధికారులతో పాటు తూర్పు ఎమ్మెల్యేనే ఈ పరిస్థితి కారణం అని వారు పాలనలో పూర్తిగా విఫలం అయ్యారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గంటా రవికుమార్, కందిమళ్ల మహేష్, ఓబీసీ మోర్చా అద్యక్షులు, ఉపాధ్యక్షులు బిజెపి నాయకులు,పాల్గొన్నారు.

## చిన్నవడ్డెపల్లిచెరువు, ముంపు కాలనీలను సందర్శించిన నగర మేయర్, ఎమ్మెల్యే

- సహాయక చర్యలో స్థానిక కార్పొరేటర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గత రెండు రోజులుగా వరంగల్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు దేశాయిపేట చిన్నవడ్డెపలి చెరువులోకి భారీ వరద నీరు చేయడంతో ఆయకట్టు గండిపడడంతో పెద్ద ఎత్తున విడుదలవుతున్న వరద నీరు కారణంగా 22వ డివిజన్‌లోని పలు కాలనీలైన రామకృష్ణకాలనీ, రామ్నాథ్‌పూరి, బృందావన్‌కాలనీ, మ్రరి వెంకటయ్యకాలనీ, శాంతినగర్ వినయకవీదిలోకి భారీ వరద నీరు చేరడంతో కాలనీలు జలమయమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఉదయం ఐదు గంటల నుండి ప్రతి కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి చిన్న వడ్డెపల్లి చెరువు దగ్గర గండి పడ్డదని తెలుసుకొని వెంటనే వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో పాటు అధికారులకు సమాచారం అందించి చిన్న వడ్డెపెల్లి చెరువు దగ్గరికి చేరుకొని గండి పడిన చోట సిబ్బందితో సహాయక చర్యల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం 13, 22 డివిజన్లలోని జలద్రిగ్బందంలో ఉన్న కాలనీలను క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక ప్రజలకు ధైర్యం కల్పించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ పరిధిలోని 80 ఫీట్ రోడ్డు వద్ద రాత్రి వీచిన గాలి దుమారం వర్షానికి రోడ్డుపై అడ్డంగా కుప్పలీని భారీ వృక్షంతో కాలనీలకు విద్యుత్ నిలిచిపోవడంతో స్పందించిన కార్పొరేటర్ బల్దియా సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి వృక్షాన్ని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు.

# జలదిగ్బంధంలో గ్రామాలు

**వరదలకు కొట్టుకు పోయిన కొండాయి గ్రామస్థులు 10 మంది**

**బిల్డింగ్‌లపై బిక్కుబిక్కుమంటున్న గ్రామస్థులు**

**బన్నాజిబంధం పశువుల కాపరి గల్లంతు**

**సహాయంపై ఎదురు చూపులు**

**సహాయ చర్యలు చేపట్టిన అధికారులు, ప్రజా ప్రతినిధులు**



**ఏటూర్‌నాగారం, జూలై 27, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండంలోని కొండాయి, మల్యాల, దొడ్ల, చల్పాక, బన్నాజిబంధం, వీరాపూర్, అల్లం వారి గన్‌పూర్ గ్రామాల ప్రజలు గోదావరి మరియు జంపన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జలదిగ్బంధం లో చిక్కుకున్నాయి. కొండాయి గ్రామానికి చెందిన సుమారు 10 మంది వరదలో కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకి ఇంత వరకు లభించలేదు. గల్లంతైన వారిలో మహబూబ్‌ఖాన్, షరీఫ్, అజ్జు, రషీద్ ఆయన భార్య మజీద్ ఖాన్ మరి కొంత మంది ఉన్నట్లు సమాచారం. కొండాయి గ్రామానికి చెందిన ప్రజలు వరద నీరు ఎక్కువగా ఉండటంతో సుమారు 60 మందిని గురువారం ఉదయం నుండి బిల్డింగ్‌లపై వారి వున్నారని, వారికి ఎలాంటి ఆహారం లేక సహాయం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మల్యాల గ్రామానికి చెందిన ప్రజలు కూడా వరద నీటి ఉధృతికి బిల్డింగ్‌లపై బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నట్లు సమాచారం. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృంధాలు అందుబాటులో ఉండి కూడా వరద ఉధృతి తీవ్రంగా ఉండటంతో వెళ్లలేని పరిస్థితి ఉన్నట్లు సమాచారం. కొండాయి, మల్యాల గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా పాషా వివరించడంతో

మంత్రి సానుకూలంగా హెలికాప్టర్‌ను పంపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారని ప్రభాతవార్తకు ఆయన తెలిపారు. గురువాం ఉదయం దొడ్ల గ్రామస్థులు సుమారు 100 మందిని పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, చిన్నబోయిన పల్లి ఆశ్రమ పాఠశాల పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు, ఆయా గ్రామాల పెద్దలున్నారు.

**పశువుల కాపరి గల్లంతు ..**

మండలంలోని బన్నాజి బంధం గ్రామానికి చెందిన పశువుల కాపరి పీరిల సమ్మయ్య పశువులను మేతం కోసం తోలుకొని వెల్లి

గల్లెంతనట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఆచూకీ కోసం అధికారుల సహాయ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. రామన్నగూడెం వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరికకు సమీపంలో ఉంది. సాయంత్రం 8.గంటలకు 14.210 మీటర్లు ప్రవహిస్తుందని తెలిపారు. 17.360 గా నమోదైతే 3వ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తుయనున్నట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని ఓడవాడలో లోతట్టు ప్రాంతాన్ని జెడ్పి సీఈఒ ప్రసూనారాణి, ఏఎస్పీ సంకీర్త్, సీఐ రాజు లు సందర్శించి వరద ఉధృతి తీవ్రంగా ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎగువ ప్రాంతాల నుండి రిఫ్రిజరేటర్, గ్యాస్ సిలిండర్లు వరదలో కొటుకొచ్చినట్లు సమాచారం.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

**-లోతట్టు ప్రాంతాల్లో అధికారులు పర్యటన**

**-టేకులగూడెం వద్ద 163వ జాతీయ రహదారిపైకి నీరు**

**-అంతరాష్ట్ర రవాణాకు ఆటంకం**



**వాజేడు ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, వాగులు పొంగి ప్రవహించడంతో పాటు, ఎగువన శ్రీరాం సాగర్, కడెం ప్రాజెక్టుల నుండి నీరు విడుదల చెయ్యడం గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. గత మూడు రోజుల నుంచి దోబూచులాడుతున్న గురువారం సాయంత్రనికి 15 అడుగులకు చేరింది. ఎగువ నుండి ఇంకా వచ్చే అవకాశం ఉండటంతో గోదావరి మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పేరూరు వదదన 15 మీటర్ల గోదావరి పెరిగగా, ఇంకా పెరిగే సూచనలు ఉన్నట్లు సిడబ్ల్యూసి వారు తెలిపారు. గత మూడు రోజుల నుండి గోదావరి పెరుగుతూ, తగ్గుతూ బుధవారం ఉదయం నుండి క్రమేపీ పెరుగుతూ వస్తుంది. ఇదిలాుండగా గత రెండు రోజుల నుండి జోరుగా వాన కురుస్తుండటం మరో వైపు గోదావరి పెరుగుతుండటంతో లోతట్టు ప్రాంతాలవారు బిక్కు బిక్కుమంటున్నారు.

**-టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి నీరు**

మండల సరిహద్దు అయిన టేకులగూడెం వద్ద 163వ జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో అంతరాష్ట్ర రవాణా చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రకు నుండి వచ్చి పోయే వాహనాలకు ఆటకం ఏర్పండింది.

**-లోతట్టు ప్రాంతాల్లో అధికారుల పర్యటన**

గోదావరి పెరుగుతున్న నేపథ్యంలో మండల అధకారులు లోతట్టు ప్రాంతాల్లో మండల అధికారులు పర్యటించి టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపై గోదావరి వరద నీరు రోడ్డుపైకి రావడంతో ఎటువైపు ఎవరు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తహసిల్దార్ సర్వర్, ఎంపీడీఓ విజయ, పేరూరు ఎస్ఐ అశోక్, గిర్దావర్‌రాజు పాల్గొన్నారు.

# పాకాలకు పొంచి ఉన్న ప్రమాదం



**ఖానాపురం, జులై 27, ప్రభాతవార్త** కాకతీయుల కాలంలో చారిత్రాత్మక పాఖాల సరస్సు గణపతి దేవుని కాలంలో నిర్మించిన పాకాల సరస్సు రైతులకు, లక్షల మంది ప్రజలకు వరప్రదాయం. మొన్నటి వరకు వర్షాల మీదనే ఆదారపడి చెరువు నిండేది. ఇటీవల కాలంలో గోదావరి జలాలు కూడా సరస్సు చెంతకు చెంతకు చేరాయి. ఎంతో చరిత్ర కలిగిన పాఖాల సరస్సుకు ఎప్పుడు లేని విధంగా ఈ సారి కట్టమైసమ్మ ప్రాంతం వద్ద చెరువు కట్ట ప్రాంతం 30 ఫీట్ల మేరా అంచు ప్రాంతం కూలి చెరువులో పడిపోయింది. చెరువు మొత్తం పూర్తి స్థాయిలో నిండి అలల తాకిడికి ఆ అంచు కూడా కొంచెం చెంకొ కూలుతుందో ఏమో అని రైతులు భయాందోళన చెందుతున్నారు. ఏదేమైనా ఎప్పుడు ఎన్ని వర్షాలు పడిన ఏమి కాని సరస్సు ఈ రోజు ఇలా కావడం బాదాకరమైన విషయమే అని రైతులు అంటున్నారు. ప్రభుత్వ అధికారులు దీంతో ఏమి అవుతుంది అనుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టి మరమ్మత్తులు చేయాలని కోరారు. ఏదైమైనా ముందస్తు చర్యలు చేపట్టనట్లయితే జరుగరాని నష్టం ఏదైనా జరిగితే దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**వెంటనే మరమ్మత్తు పనులు చేపడుతాం: ఎమ్మెల్యే..**

పాఖాల కూలిన కట్ల అది సరస్సు కట్ట కాదని సరస్సు చుట్టు గోడ నిర్మిస్తున్నప్పుడే పోసిన మట్టే కూలిందని అన్నారు. ఏదేమైనా కూడా అధికారులతో పర్యవేక్షించామని ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నామని వర్షాలు ఆగిపోగానే శాశ్వత పనులు చేపడుతామని ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఐబి అధికారులు, తెరాసా నాయకులు పాల్గొన్నారు.




## మానేరులో చిక్కుకున్న రైతులను రక్షించిన పోలీసులు

-ప్రత్యేక బోట్ ద్వారా రైతులను తరలించిన వైనం

-కాటారం డిఎస్‌పి, కాటారం సిఐకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**కాటారం, జూలై 27 ప్రభాతవార్త** కాటారం మండలంలోని గంగారం మానేరులో వరద ఉధృతికి గురువారం అజ్మీర రాజు, సంతోషం రాజు, సకినాల రాజయ్య, బూత్కం శేఖర్ అనే రైతులు చిక్కుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మానేరు మోటార్ల కోసం వెళ్లిన రైతులు అక్కడికక్కడే చిక్కుకపోయారు. దీంతో తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఒడ్డున చేరుకొని నిరాశ్రయులయ్యారు. ఎన్ని గంటలు అయినా కానీ వారి రాకకోసం ఎదురూచూసిన వారందరు ఆవేదనకు గురయ్యారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావులు చేరుకొని పరిస్థితిని ఆరా తీశారు. దీంతో చిక్కుపోయిన రైతుల ఆనవాళ్లను తెలుసుకునేందుకు డ్రోన్ సహాయం చేసుకున్నారు. దీని ద్వారా రైతుల పరిస్థితిని తెలుసుకున్న అధికారులు ప్రత్యేక బోట్‌లను తెప్పించి రైతులను కాపాడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. ఎంతో శ్రమించి రైతులను కాపాడిన కాటారం డిఎస్‌పి రామ్మోన్ రెడ్డి, కాటారం సిఐ రంజిత్ రావు, సిబ్బందికి పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రానికి తరలింపు



**ఏటూర్‌నాగారం, జూలై 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బూటారం గ్రామంలో జంపన్న వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సుమారు 100 కుటుంబాలను

సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి ఆధ్వర్యంలో వైటీసీ పునరావాస కేంద్రానికి తరలించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కూడా బూటారం గ్రామానికి వరద నీరు చేరిన దాఖలాల్లేవని, ఇప్పుడు గ్రామంలోకి వరద నీరు చేరడంతో ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యమ్రంలో పంచాయతీ సెక్రటరీ అశోక్, బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతా జలమయం..

-ఓరుగల్లు నగరాన్ని వదలని.... వరద నీరు -నీటి తాకిడికి తెగిన త్రీ సిటి లింక్ రోడ్లు -నీట మునిగిన కాలనీలు -బంద్దైన రాకపోకలు -నదులను తలపిస్తున్న కాజిపేట రైల్వేస్టేషన్ హన్మకొండ, వరంగల్ బస్టాండ్ -కట్టుబట్టలతో పునరావాస కేంద్రాల్లో బిక్కు బిక్కుమంటున్న నగర ప్రజలు -వందల కోట్లలో ఆస్థి నష్టం -విద్యుద్ఘాతానికి ఒకరు గోడకూలి మరొకరు మృతి -సహాయక చర్యల్లో విఫలమైన అధికార యంత్రాంగం



ప్రభాతవార్త- హన్మకొండ:

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల తాకిడికి వరంగల్, హన్మకొండ, ఖాజిపేట త్రీసిటి జలమయం అయింది. అధికార యంత్రాంగం సహాయ చర్యలు చేపట్టినప్పటికి ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షపు నీటితో పాటు వరదవు నీరు తోడవ్వడంతో నాలాలు ఉప్పొంగి డ్రైనేజి వ్యవస్థ దెబ్బతిని రోడ్లన్ని నదుల్లా ప్రవహించి వందల కాలనీలు నీటమునగడంతో వందల కోట్లలో అపార నష్టం వాటిల్లగా జలద్రిగ్భందంలో చిక్కిన నగర ప్రజలు లోతట్లు ప్రాంతాల వాసులు కట్టుబట్టలతో తమ ఇండ్లలోని వస్తువులను ఇండ్లను వదిలి ఆవాస కేంద్రాలకు, పునరావాస కేంద్రాలకు కట్టుబట్టలతో వచ్చి ఆహారం కోసం వచ్చి ఆకలితో అల్లాడుతున్నారు. అధికార యంత్రాంగం ఆహారపు పొట్లాలు అందించి సహాయక చర్యలు చేపట్టినప్పటికి తమ ఇండ్లన్ని జలమయమై లక్షల్లో ఆస్థి నస్టాన్ని గుర్తు చేసుకొని నగర ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గురువారం ఉదయం హన్మకొండ అలంకార్ టాకీస్ ప్రాంతంలో వర్షానికి తెగిపడిన విద్యుత్ వైర్ తగిలి ఒకరు మరణించడంతో వరంగల్ నగరంలో పాత పెంకుటిల్లు కూలి మరొకరు మరణించారు. హైదరాబాద్ నగరం తర్వాత ఎప్పటికి రద్దీగా ఉన్న చారిత్రాత్మక ఓరుగల్లు నగరం జన సందడితో ఉండే కాజిపేట రైల్వేస్టేషన్, హన్మకొండ బస్టాండ్, వరంగల్ బస్టాండ్ జలమయం కాగా ప్రయాణికులు లేక వెలవెలబోతుంది. హన్మకొండ, వరంగల్, ఖాజిపేటలను కలిపే లింక్ రోడ్లు తెగి రోడ్లపై సముద్రాన్ని తలపిస్తూ నీరు ప్రవహిస్తుండటంతో ఓరుగల్లు నగరమంతా ఎక్కడ చూసినా నదులను తలపించే విధంగా నీరు ప్రవహిస్తుంటుంది. ఇతర పరిసర గ్రామాల నుండి పలు పనుల నగరానికి వచ్చే ప్రజలు ఎక్కడికక్కడే ఉండటం కొన్ని కాలనీలు, వర్షానికి విద్యుత్, వైర్లు తెగిపోవడంతో గత రెండు రోజుల నుండి నగరంలోని కాలనీలు అందకారంలో ఉన్నాయి. ఖాజీపేట, మడికొండ, హన్మకొండలోని ప్రకాష్‌రెడ్డి రెడ్డిపేట రెవిన్యూ కాలనీ వడ్డెపెల్లి ఎన్‌జీవోస్ కాలనీ, కేయూ జంక్షన్, గోపాలపురం, నయీమ్‌నగర్, వికాస్ నగర్, అశోక్‌నగర్ కాలనీలు వరంగల్‌లోని సంతోషిమాత నగర్ ఆటో నగర్, శివనగర్, ఎన్‌టిఆర్‌నగర్, కాశిబుగ్గ, రంగశాయిపేట దేశాయిపేటలోని పలు కాలనీలు ఇప్పటికి జలద్రిగ్భందంలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. కూలి పనిచేసే దినసరి కూలీలు వేసుకున్న పూరి గుడిసెలు పెంకుటిండ్లు నేలమట్టం అయ్యాయి. అటు పోలీస్ సిబ్బంది అదికార యంత్రాంగం అప్రమత్తమై చర్యలు చేపడుతున్నప్పటికి నగరంలోని ఇంకా యాబై కాలనీల్లోని ఇండ్లు జలద్రిగ్భందంలోనే ఉన్నాయి. ఆయా కాలనీల్లోని కాలనీవాసులు నీరు చేరని తమ బందువుల ఇండ్లలో అధికారులు ఏర్పాటు చేసిన పునరవాస కేంద్రాల్లో బ్రతుకు జీవుడా అని కొట్టుమిట్టాడుతున్నారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ సమాచారాన్ని నగర ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. కాగా వదర బాదితులను పరామర్శించడానికి అధికార జిల్లా కలెక్టర్లతో పాటు నగర ఎమ్మెల్యేలు, నగర పశ్చిమ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వినయ్‌భాస్కర్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి, రెవిన్యూ అధికారులు, కార్పొరేషన్ అధికారులతో పాటు పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కాగా ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ నేతలు సైతం వరద బాదితులను పరామర్శిస్తూ ఓదారుస్తున్నారు. కాగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాలను సందర్భించి బాదితులను ఓదార్చి ప్రభుత్వం అండగా ఉంటుందని నగరంలో శాశ్వత చర్యలు చేపడుతామని ప్రజలు ఎవ్వరు అధైర్యపడోద్దని ఎమ్మెల్యేతో పాటు మంత్రి ఎర్రబెల్లి బాదితులను ఓదార్చారు. ఏదేమైనా గత నాలుగు రోజులుగా వరంగల్ నగరానికి ఇతర జిల్లాల రాకపోకలు నిలిచిపోవడంతో పాటు నగర పరిసర ప్రాంతాల్లో మండల పరిధిలో ఉన్న వరద దాటికి కొట్టుకుపోవడం గ్రామాల్లోని చెరువులు మత్తళ్ల పోయడం ఇప్పుడిప్పుడే రైతులు సాగు చేసిన పంటలు ఎదుగుతున్న క్రమంలో పత్తి మొక్కజొన్న వేసిన వరినాట్లు వరద ఉదృతికి కొట్టుకుపోవడం అన్నదాతలను అందోళనకు గురి చేస్తుంది. కాలనీల్లో వదర నీటిని తరళించడానికి అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టాలని వరద నీరు చేరి ఇంటిలో జరిగిన ఆస్థి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని నగర ప్రజలు ప్రభుత్వాని కోరుతున్నారు.

# అల్పపీడన బీభత్సం

- జలద్రిగ్భందంలో పరకాల - రహదారులు జల నిర్భంధం - నీటమునిగిన నివాసాలు - కొట్టుకుపోయిన వాహనాలు - నీటి ప్రవాహానికి రోడ్లు ధ్వంసం - 20 ఏళ్లుగా ఇదే పరిస్థితి - పాలకులకు లేదు సానుబూతి - ఇది పరకాల పరిస్థితి!

ప్రభాతవార్త- పరకాల:

పది రోజులుగా కురుస్తున్న వర్షాలు ఆ వర్షాలకు తోడు బంగాళాఖాతంలో అల్పపీడన బీభత్సం దాంతో పరకాల ప్రాంతానికి వచ్చే వెళ్లే రహదారులు జల నిర్భంధానికి గురయ్యాయి. గురువారం జనజీవనం బుధవారం రాత్రి భారీ వర్షానికి అతలాకుతం అయింది. ప్రస్తుతం పరకాల జలద్రిగ్భందంలో ఉంది. ఇదే పరిస్థితి 20 ఏళ్లుగా కొనసాగుతోందని అనుభవజ్ఞులు చేబుతున్నారు. గత పాలకులు అభివృద్ధి పనుల చర్యలు తీసుకోవడంలో శ్రద్ద వహించలేదని అధికార పార్టీ, దశాబ్ధి పరిపాలనలో అధికార పార్టీ చేసిన అభివృద్ధికి నిదర్శనం ఈ వరదలే సాక్ష్యమని విపక్షాలు అంటున్నాయి. ఇరువర్గాలు జనజీవనాన్ని జలకాలాటగా చేసి పబ్బం గడుపుకుంటున్నాయని ఆయా ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం వస్తోంది పోతోంది. నిత్యం ఎదుర్కొనే వరద ముంపుకు మాత్రం మోక్షం లేదని పలు ప్రాంతాల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అవి ముంపుకు గురైనవా?... తెలియాడుతున్న ఇండ్ల!...**

పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రధానంగా పేర్కొనదగినవి శ్రీనివాస కాలనీ, మమతానగర్, మాదారం కాలనీలతో పాటు నాగారం పైడిపల్లి చెరువు శివారు ప్రాంత ప్రజల నివాసాలు ప్రస్తుతం బుదవారం నాటి రాత్రి కురిసిన వర్షానికి ఆ కాలనీల్లో ఇండ్లలో వరద నీరు చేరింది. ముంగిట్లోకి వచ్చి చూస్తుండగానే ఇండ్లోని వస్తువలన్నీ వరదలో కొట్టుకుపోయాయి. చూడగానే తమ ఇండ్ల చుట్టూ వర్షపు వరద చేరింది. అవి వరద నీటికి ముంపుకు గురైనవా? లేదా నీళ్లలో తెలి ఆడుతున్న ఇండ్లా? అని నవ్వుకోవడం విడ్డూరం. అయినా ఈ పాలకులకు సిగ్గు రాదు. ఇరవై నుండి పదేళ్ళ క్రితం వరకు ఇదే తంతు కొనసాగుతోంది.

**వరద ఉద్రుతికి కొట్టుకుపోయిన వాహనాలు!**

కాగా అప్పపీడన వర్ష వరద ఉధృతికి పలు ఇళ్ల ముందు నిలిపిన వాహనాలు



మమతానగర్‌లో లోతట్టు ప్రాంతాలలో వరదలు కొట్టుకుపోయాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రధానంగా కొట్టుకుపోయిన వాటిలో ఉన్నాయని, బాదితులు గుండెలు బాదుకుంటున్నారు. ఇసుక డంపుల్లో నిల్వ కున్న ఇసుక వరద ముంపులో కొట్టుకుపోయింది. పలు విధానాలుగా ఈ ప్రాంతంలో కొట్లాది రూపాయల ఆస్థి నష్టం జరిగినట్లుగా పలువురు పేర్కొంటున్నారు.

**పాలకులకు లేదు చిత్తశుద్ధి!**

నివారణ చర్యలు కల్పించిన పాలకులకు మాత్రం చిత్తశుద్ధి లేకపోవడం గమనార్హం. వర్షాకాలం వచ్చినప్పుడల్లా ప్రాంతాలను సందర్శించి, పరిశీలించడం, ఆ సమయంలోనే కంటిదుగుపు చర్యలు చేపట్టి తదనంతరం కన్నెత్తి చూడకపోవడం వారి పాలనా విధానం. ఇదే విధానం పరకాల నియోజకవర్గ పరిధిలో కొనసాగడం గమనార్హం.

## హన్మకొండ వార్త

## ఉప్పొంగిన గుర్రాలబ్బి

-కొట్టుకుపోయిన కారు

-ఇద్దరిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



పరకాల, జులై 27, ప్రభాతవార్త

పరకాల మండలం నాగారం గ్రామ శివారులోని గుర్రాలబ్బిలోలో లెవల్ కాజ్వే గురువారం ఉప్పొంగింది. దీనిని దాటడానికి యత్నించిన కారుతో ఇద్దరు కొట్టుకుపోయారు. వరద ఉదృతిలో కారు రెండు తాటిచెట్ల మధ్య తట్టుకొని ఆగిపోయింది. అందులో ఇద్దరు ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు నుంచి మొగుళ్లపల్లికి వెళ్తున్నారు. ఇద్దరు అన్నదమ్ములు వంగల సాయిరాం. అరుణ్‌కుమార్ అందులో ఉన్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది నారాగాని రాజు సత్యంలు మరో ఇద్దరు గ్రామస్తుల సహాయంతో కాపాడారు.

## వరద బాధితులకు పునరావాసం కల్పించాలి

– మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



పరకాల, జులై 27, ప్రభాతవార్త

అల్పపీడనంతో నిరాశ్రయులుగా మారుతున్న వారికి పునరావాసం కల్పించి నిత్యవసర సరుకులు అందించాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని వరద ప్రాంతాలను బిజెపి నాయకులతో కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నడికూడ మండలాలలోని గ్రామాల ప్రజలు వర్షాలతో తీవ్ర నస్టానికి గురయ్యారని తెలిపారు. వర్షాలతో ఆయా గ్రామాల నుంచి బయటికి రావాలన్న రహదారులు మృత్యమైనాయని చెప్పారు. కంటాత్మకూర్ విద్య నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఇప్పటికి నిర్మాణం చేయలేదని ఆరోపించారు. అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రికి తరళించలేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే అందుబాటులో ఉండి ఆదుకోవాల్సి ఉండాలి. కనుమరుగైనాడని ఆరోపించారు. వర్షాలతో కూలిన శిథిలావస్థలో ఉన్న ఇళ్ల వారికి సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.జయంత్‌లాల్, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, మారబోయిన శివకుమార్, ఉపాధ్యక్షులు సంఘు పురుషోత్తం, ఆకుల రాంబాబు, బలభద్రరాజు, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన రూ.25లక్షల ఎరువులు!



పరకాల, జులై 27, ప్రభాతవార్త

భారీ వర్షాలతో ఉప్పొంగిన దామెర చెరువు మత్తడి ప్రాంతంలో ఉన్న తన ఫర్టిలైజర్ గోదారం వరదలో ముగినిపోయిందని బాదితుడు పంచగిరి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం వెళ్లి చూడగా యూరియా, డిఏపీ 20-20 వంటి ఎరువులు క్రిమీ సంహారక మందులు నీటి పాలయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ముందస్తుగా తీసుకొచ్చిన ఎరువులు నీటిపాలయ్యాయని వాటి విలువ రూ.25లక్షలు ఉంటుందని శోకసముద్రంలో మునిగిపోయాడు.

## జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం



రాయపర్తి, జులై 27, ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ అకాల వర్షాలకు గురువారం మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై భారీ వృక్షం రోడ్డుపై అడ్డంగా పడింది. చెట్టు కూలీ సమయానికి ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్డుపై చెట్టు విరగడంతో కిలో మీటర్ మేరకు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న అధికారులు తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ విజయ్‌కుమార్, సర్పంచ్ గారే నర్సయ్య సహకారంతో జేసీబీ సహాయంతో చెట్టును తొలగించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**- సొసైటి గోదారం**

**ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది**

**చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక రాజపల్లి గ్రామంలో రూపాయలు 60లక్షలతో 600 మెట్రిక్ టన్నుల గోదామును నిర్మించారు. ఇట్టి గోదాం ప్రారంభోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడన్నారు. వ్యవసాయ రంగాన్ని భలోపేతం చేసేందుకు ఇప్పటికే ప్రాజెక్టులు నిర్మించామన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు రైతుబందు రైతు బీమా కల్పించాడన్నారు. ఇలాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కాగా చెన్నారావుపేట సొసైటికి రాష్ట్రంలోనే తగిన గుర్తింపు ఉందదన్నారు. సొసైటి ఆధ్వర్యంలో గోదాములు ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఇప్పటికే సొసైటి రైతు సభ్యులు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని స్థానిక రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి, సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ సర్పంచ్ నామాల భాగ్యమ్మ, డైరెక్టర్లు, మజ్జిగ రాంబాబు, జంగిలి రాజు, గూళ్ల కవిత అశోక్, ఇస్లావత్ గోపి, స్థలదాత గోపు జైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పీవో చిట్టె రవి తదితరులు పాల్గొన్నారు.




## లక్షయాభైవేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త**



వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం ఒక వరంలా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన నానబోయిన కోమలకి ఒక లక్ష 50వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. సహాయం అందించిన సీఎంకు, ఎమ్మెల్యే పెద్ది లబ్ధిదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన చెట్లు.. నెలకూలిన విద్యుత్ స్థంబాలు

**చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త**



భారీ వర్షాలతో మండలంలో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఏకదాటిగా కురిసిన వర్షానికి తోడు పెనుగాలులు తోడవ్వడంతో మండలంలో తీవ్ర నష్టం వాటిల్లింది. బుదవారం రాత్రి నుండి తెల్లవారు వరకు ఎడతెరిపి లేని భారీ వర్షం కురిసింది. అలాగే పెనుగాలులు వీయడంతో చెట్లు కూలకొరిగాయి. నర్సంపేట నెక్కొండ, పాపయ్యపేట, లింగగిరి, ఎల్లాయిగూడెం మార్గాలలో భారీ వృక్షాలు సైతం నెలకొరిగాయి. అంతేగాక మరికొన్ని గ్రామాల్లో వృక్షాలు ఇండ్లపై కూలడంతో ఇల్లుద్వంసమయ్యాయి. అంతేగాక పలు గ్రామాల్లో పెంకుటిల్లు, పూరిగుడిసెలు, కొన్ని పూర్తిగా మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. దీంతో బాదితులు బిక్కు బిక్కు మంటూ గడప సాగారు. అలాగే బుదవారం రాత్రి నుండి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో వైర్లపై చెట్లు పడగా స్థంబాలు నెలకొరిగాయి. దీంతో మండలంలో పెద్దమొత్తంలో విద్యుత్ స్థంబాలు దెబ్బతిన్నాయి. ఇలా రాత్రి నుండి గురువారం పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చీకట్లో మగ్గుతుండగా మొబైల్ ఫోన్‌లో సైతం చార్జింగ్ లేక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నారు.

## కుంబ వృష్టి వర్షంతో పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు

**చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త**



మండలంలో బుదవారం రాత్రి కుంబ వృష్టి భారీ వర్షంతో జనం కాకా అల్లాడిపోయారు. బుదవారం మధ్యాహ్నం నుండి మొదలైన ఎడతెరిపి లేని వర్షం రాత్రి పూట కుండపోత వర్షం కురుస్తూనే ఉంది.తెల్లవారే సరికి విరామం లేని వర్షంతో ఎక్కడ చూసినా వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. అన్ని చెరువులు, కుంటలు నిండి పెద్ద ఎత్తున మత్తళ్లు పోస్తున్నాయి. కనీవిని ఎరుగని రీతిలో భారీ వర్షంతో ప్రజల అవస్థలు మొదలయ్యాయి. కనీసం ఇంట్లో నుంచి బయటికి రాని పరిస్థితి నెలకొనడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వల్లెదీశారు. వర్షానికి తోడు పెనుగాలులు వీయడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని భయానక పరిస్థితులు నెలకొన్నాయి. జడివానకు తోడు ఈదురు గాలులు ఆపై విద్యుత్ సరఫరా లేక అందకారం నెలకొంది.

**పోలీసులు అప్రమత్తం..**

ఎడతెరిపి లెని భారీ వర్షంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. కంటిమీద కునుకు లేకుండా ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వాగుల వద్ద చేపల వేటగాళ్లను హెచ్చరించారు. అవసరమైతే తప్పా ప్రజలు బయటికి రావద్దని ఇండ్లకే పరిమితం కావాలని సూచించారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మండలంలో 215.4 మీ.మీ వర్షాపాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.

## మాదన్నపేట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త**

మాదన్నపేట చెరువును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. గత కొద్ది రోజులుగా కుండపోత వర్షాల కారణంగా నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు కట్టను గౌరవ ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి గురువారం పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య బృందం నిత్య పర్యవేక్షణ చేయాలని, ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం మాదన్నపేట చెరువు కట్టపై ఉన్న మైసమ్మతల్లికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. పరిశీలనలో ఎమ్మెల్యే వెంట ఆర్డీవో, తహసీల్దార్, స్థానిక కౌన్సిలర్, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలి



**నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త**

ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్‌సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈస్ట్ జోన్ డీసీపీ మురళీధర్ అన్నారు. గురువారం గత రెండు రోజులుగా వలుగు పోస్తున్న మాదన్నపేట చెరువును సందర్శించి ఆయన హెచ్చరికలు జారి చేశారు. మత్తడి వద్ద ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చూసుకోవాలని డిసిపి సిబ్బందికి సూచించారు. వరద ఉదృతి తీవ్రంగా ఉన్నందున మత్స్యకారులు, యువకులు చెరువుల్లో ప్రవేశించకూడదన్నారు. డీసీపీతో పాటు స్థానిక ఏసిపి తిరుమల్, సిఐలు పులి రమేష్, సూర్యప్రసాద్‌లు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



**నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే ద్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్‌నడ్డా, జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజ్‌కుమార్ చౌహాన్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్‌రెడ్డి, తెలిపిన విధంగా ప్రధాని నరేంద్రమోడి రాజస్థాన్ రాష్ట్రంలో స్పీకర్ నుండి ఈ దిగువ తెలిపిన రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారు. దీని వర్చువల్‌గా నర్సంపేట పట్టణంలోని గ్రోమోర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి యొక్క 14వ విడుత రైతు ఖాతాల్లో జమ చేశారు. దీనిని వీక్షించిన నర్సంపేట పట్టణ రైతులు సోదరులు 8.5 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి యొక్క 14వ విడుతను రైతుల ఖాతాలలో జమ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్లచర్ల రామానంజనేయులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంటి వీరప్రకాష్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్విరాజ్ పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త**



ఎడతెరిపి లేని కుంబవృష్టి వర్షం కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అక్కల్‌చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ అన్నారు. రెండు రోజులుగా కురిసిన అతి భారీ వర్షంతో గ్రామంలో వరద తాకిడి కొనసాగింది. దీంతో గురువారం ఉదయమే గ్రామ సర్పంచ్ గ్రామంలో వాడ వాడన సందర్శించారు. లోతట్టు ప్రాంతాలు నీటి ముంపుకు గురికాగా ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక అక్కల్‌చెరువు రాళ్లకుంట, గొట్లకుంటలను సందర్శించి వాటిని పరిశీలించారు. రెవిన్యూ యంత్రాంగం అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కూలిన ఇండ్లను పరిశీలించి బాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం యావత్ ప్రజానికం క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మరో రెండు రోజుల పాటు ఇదే పరిస్థితులు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కాగా ఇల్లుకూలిపోయిన బాదితులకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు మంజూరి చేయాలన్నారు. విరిగిన విద్యుత్ స్థంబాల స్థానంలో మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ బానోతు వీరన్న, బాదావత్‌వీరునాయక్, తేజావత్ శివ, ఇస్లావత్ వీరు, భద్రు, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతొలగింపు పనులు వేగవంతం

**చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త**



రోడ్లపై పడిన చెట్ల తొలగింపు పనులను బుదవారం ఖాదర్‌పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో వేగవంతం చేశారు. గత రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి తోడు పెనుగాలులతో విద్యుత్ స్థంబాలు నెలకొరగా పలు చెట్లు విరిగి రోడ్లపై పడిపోయాయి. దీంతో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడసాగారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వెంటనే నివారణ చర్యలు చేపట్టారు. స్థానికుల సహాయంతో చెట్లను తొలగించగా ట్రాక్టర్ డ్రోజర్ సహాయంతో రోడ్లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు చింత మహేందర్, సీనియర్ నాయకులు పెంతల బుచ్చిరెడ్డి, సింగిరెడ్డి ప్రతాప్, రవి, కూస శ్రీను, కూస రాజు, తోటకూరి రాజేష్, కూస రాజయ్య, రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి ప్రాంతాన్ని సందర్శించిన డీసీపీ

**ఖానాపురం, జులై 27, ప్రభాతవార్త**



గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పాఖాల సరస్సు ప్రమాద స్థాయిలో మత్తడి పోస్తుండటంతో పోలీసులు పర్యటకులను మత్తడి ప్రాంతానికి దూరంగా ఉంచుతున్నారు. గురువారం మత్తడి ప్రాంతాన్ని డీసీపీ మురళీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సరస్సు మత్తడి ప్రాంతానికి పర్యటకులు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు కూడా అత్యవసరం అయితేనే బయటికి వెళ్లాలని అన్నారు. అనంతరం నర్సంపేట కొత్తగూడెం రహదారిపై పాఖాల వాగు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో అటు వైపు రాకపోకలను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుమల్, దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్, నర్సంపేట సిఐ పులి రమేష్, ఎస్ఐ పిట్టల తిరుపతితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీట మునిగిన మిర్చి నారుమళ్ళు



కోటి రూపాయలకుపైగా నష్టం
కన్నీరు పెడుతున్న రైతులు
నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మంగపేట జూలై 27, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని గౌరారం వాగు మిర్చి రైతులను నిలువునా ముంచింది. గత 20రోజుల నుండి వాగు ఒడ్డున మిర్చి గింజలు నాటుకున్న రైతులు ఇటీవలె కురిసిన భారీ వర్షాలకు కొంత కొతకు గురి కాగా మరికొంత ఇసుక మేటలు వేశాయి. గౌరారం వాగు కమ్మడంతో సుమారు వెయ్యి ఎకరాలకు సరిపడా మిర్చి నారు మళ్ళు రైతులు పోసుకున్నారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నీట మునిగాయి సుమారు కోటీ రూపాయలకు పైగా నష్టం జరిగిందని రైతులు తెలుపుతున్నారు. తిమ్మంపేట పెద్ద చెరువు, అబ్బాయిగూడెం ప్రధాన రోడ్డుకి గండిపడింది. నీరు వరద ఉధృతంగా ప్రవహిస్తుండగా శనిగకుంట వెళ్ళే దారిలో పెద్ద వాగె సైతం ఉధృతంగా ప్రవహిస్తుంది. పెద్ద ఎత్తున గౌరారం వాగుకి వరద రావడం నూతనంగా ఇదే వాగుపై నూతనంగా బ్రిడ్జి నిర్మించడంతో ఆవాగు వద్ద వరదకు కొట్టుకు వచ్చిన చెట్లు, చెత్త అంతా అడ్డపడి వర్షపు నీరు నెమ్మదిగా వెళ్ళుతుండటంతో వెనుకకు వరద కమ్మి రైతులు నాటుకున్న మిర్చి విత్తనాల నారుమళ్ళు సుమారు 90శాతం మేర వరదకు మునిగి పోయాయి. దీనితో రైతులు తీవ్రంగా నష్ట పోయారు. ఆదిలోనే హంసపాదు అన్న విధంగా తయారైంది సుమారు కోటి రూపాయల విలువైన మిర్చి నారుపై ఇసుక మేటలు వేశాయి, నారుమళ్ళు కోతకు గురయ్యాయి, ముంపుకు గురయ్యాయి. కేవలం మంగపేట సినిమాహాల్ ప్రాంతంలో సుమారు 50లక్షల విలువైన మిర్చి నారుమళ్ళు వరద ముంపుకు గిరికావడం రైతులు తీవ్రంగా నష్ట పోయారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.




# వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా సహాయ కార్యదర్శి జనగాం దుర్గారావు ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి లేఖలు గురువారం రాయడం జరిగింది. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి దుర్గారావు మాట్లాడుతూ.. అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి ఒక వర్కింగ్ జర్నలిస్టులకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని ఈ ఉద్యమం ద్వారా కోరారు. అలాగే మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డ్స్ పరిమిత హాస్పిటల్‌లో మాత్రమే పనిచేయడం జరుగుతుందని, అన్ని ప్రైవేట్ హాస్పిటల్‌లో అన్ని వేళలా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. జర్నలిస్టుల పిల్లలందరికీ స్కూల్ ఫీజుల్లో 100 శాతం రాయితీ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు డబుల్ బెడ్ రూమ్స్, ఇంటి స్థలాలు, దళితుల జర్నలిస్టులకు వర్తింపజేసి తమను ఆదుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో దశాబ్దాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉద్యమానికి ఊపిరి పోశారని, తమ కథనాలతో ఆహర్నిశలు కృషి చేసిన జర్నలిస్టులకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్టుల చిరకాల ఆశలు ఇళ్లస్థలాలు, ఇండ్ల కళ నెరవేరుతాయకన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైన జర్నలిస్టుల సమస్యలను పట్టించుకొని వారికీ చేయూతనివ్వాలని నాగరాజు కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన పోస్ట్ కార్డులను తపాలా బాక్స్‌లో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్, మహేష్, చిరంజీవి, రాజబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిన కుటుంబానికి సాయం



వెంకటాపురం(నూగూరు), జూలై 27,ప్రభాతవార్త:

మండల పరిధిలని పాత్రాపురం గ్రామానికి చెందిన గార నీలం కుటుంబానికి చెందిన పెంకుటిల్లు కురుస్తున్న అధిక వర్షాలకు కులింది దీందో కుటుంబం నిరాశ్రయులు కావడంతో విషయం తెలుసుకున్న అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పీర్ల కృష్ణబాబు స్పందించి ఆకుటుంబానికి ప్రస్తుత అవసరాల నిమిత్తం 25కేజిల బియ్యం,మూడువేల రూపాయల నగదు ఆకుటుంబసభ్యులకు అందజేశారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలడంతో పెనుప్రమాదం నుండి ఆకుటుంబం బయటపడింది అని ఇల్లు లేక పోవడంతో వారు ఆశ్రయం కోల్పోయారు అని వీరిని ప్రభుత్వం కుడా అదుకోని రెండుపడకల ఇల్లు మంజూరు చేసి అదుకోవాలని అన్నారు.తమ పరిస్థితిని చూసి సాయం అందిన అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు ఆకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు బాడిన రాఘవులు,కాక శేఖర్,కంతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ముంపు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నుండి ప్రజలను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భారీగా కురుస్తున్న వర్షాలకి కన్నాయిగూడెం మండలంలో ఉన్న గ్రామాలలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలను గమనిస్తూ వరద ముంపు బాధితులకు అండగా ఉండాలని అన్నారు.

# మల్హర్‌లో జల ప్రళయం..



మల్హర్‌రావు, జూలై 27, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురుస్తున్న వర్షాలకు మల్హర్‌రావు మండలంలోని చిన్నతూండ్ల, మల్లారం, పెద్దతూండ్ల, వల్లెంకుంట గ్రామంలోని కుంభంపల్లి గ్రామాల్లో జల ప్రళయమే సృష్టించింది. మానేరు ప్రవాహం ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో మానేరు దబ్బగట్టు ప్రాంతంలో ఆరేవాగు నీటిని పోటేయడంతో ఆరేవాగు పరివాహక గ్రామాలైన చిన్నతూండ్ల గ్రామం పూర్తిగా నీట మునుగగా మల్లారం, రావులపల్లి గ్రామాలు పాక్షికంగా నీట మునిగి జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. చిన్నతూండ్ల, లమ్లారం, రావులపల్లి గ్రామాల ప్రజలను అధికారులు ట్రాక్టర్లతో నడుము మంటి నీళ్లలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కుంభంపల్లి, వల్లెంకుంట, తాడిచర్ల మానేరు పరివాహక ప్రాంత ప్రజలు ఏక్షణంలో ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. మల్లారం విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ పోల్స్ నీట మునుగగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి కారు చీకట్లోనే కాలం వెల్లదీసే దుస్థితి నెలకొంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తాడిచర్ల, మల్లారం, నాచారం, అన్సాన్‌పల్లి, చిన్నతూండ్ల తదితర గ్రామాల్లో పలువురి ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వరద ఉధృతికి మల్లారం ఇసుక క్వారీలో గల వేబిల్ కంటైనర్ మానేరు ఉధృతికి కొట్టుకుపోయింది. ఆరేవాగు వంతెన నీట మునిగి రాకపోకలు, జనజీవనం స్థంభించిపోయింది. వందలాది ఎకరాల్లో పత్తి, వరినాట్లు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. ఎడ్లపల్లి గ్రామ శివారులోని కాపురం, ఐరచెరువు, ఆయా గ్రామాల చెరువులు నిండు కుండలను తలపిస్తూ మత్తడి దూకి పారుతున్నాయి. ఈసందర్భంగా తమిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ నరేష్‌లు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంత ప్రజలకు కొయ్యూరు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. కరీంనగర్ ఎల్ఎండి డ్యాం వరద ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గేట్లను ఎత్తి వేస్తున్నట్లు తెలిపారని పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని రైతులు, పశువుల కాపర్లు మత్స్యకారులు మానేరు పరివాహక ప్రాంతంలోకి వెళ్లకుండా ఉండాలని హెచ్చరించారు.

# మత్తడి పోస్తున్న పాకాల

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



ఖానాపురం, జులై 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని పేరు ప్రఖ్యాతలు గాంచిన పాఖాల సరస్సు గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద నీరు వచ్చి చేరడంతో సరస్సు రెండు ఫీట్లతో మత్తడి పోస్తుంది. గత ఐదు సంవత్సరాల నుండి వరుసగా పాఖాల సరస్సు మత్తడి పోస్తుండటంతో నియోజకవర్గ ప్రజలకు, ఆయాకట్టు రైతులకు ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి. గురువారం ఉదయం సరస్సు మత్తడి పోస్తున్న విషయం తెలుసుకున్న పర్యటకుల తాకిడి సరస్సుకు ఎక్కువైంది. మత్తడి వద్ద ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేరుకొని కట్టమైసమ్మకు పూజలు నిర్వహించి మత్తడి ప్రాంతంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక రోజులోనే ఆరు ఫీట్ల నీరు రావడం సరస్సు చరిత్రలోనే మొదటి సారి అయి ఉంటుందని అన్నారు. దాదాపుగా ఆరు ఫీట్ల నీరు అంటే ఒక టీఎంసీ అని చెరువు ఎగువ ప్రాంతంలో 30 నుంచి 40 సె.మీల వర్షం పడితేనే చెరువు అలుగు పోస్తుందన్నారు. పర్యటకులందరు అలుగు ప్రాంతం వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రేంజర్ రమేష్, సెక్షన్ ఆఫీసర్ మోహన్ సరస్సు మత్తడి ప్రాంతం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, తుంగబందం కన్వీనర్ వేజెల్ల కిషన్‌రావు, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణతో పాటు ఐబి అధికారులు పాల్గొన్నారు.

## కొండాయి జంపన్న వాగులు -నలుగురు గల్లంతు



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:


ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో గురువారం జంపన్న వాగులో నలుగురు స్థానికులు గల్లంతయ్యారు. గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో కొండాయి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టడంతో ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్న సమయంలో కొండాయి గ్రామానికి చెందిన రషీద్, షరీఫ్, అర్జున్, మహబూబ్ ఖాన్ అనే నలుగురు వ్యక్తులు వరద నీటిలో గల్లంతు అయినట్టుగా, సమాచారం మరో నలుగురు గ్రామస్తులను స్థానికులు ఒడ్డుకు చేర్చారు. సంఘటన స్థలంలో ఎన్డీఆర్ఎఫ్ బృందంతో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఏటూరునాగారం ఏఎస్పి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

## వరద బాధితులకు సురక్షిత ప్రాంతానికి తరలించిన బిఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

గత కొన్ని రోజుల నుండి, కురుస్తునటువంటి భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని దొడ్ల, కొండాయి, గ్రామాల మధ్య ఉన్న జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా దొడ్ల గ్రామాన్నీ వరద నీరు చుట్టు ముడుతుండగా, ఆ గ్రామస్తులతో మాట్లాడి పోలీస్‌ల, ప్రభుత్వ అధికారుల సాయంతో చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలకు తరలించడం జరిగింది.

# వరద ముప్పు



జలదిగ్బంధమైన వరంగల్




జలదిగ్బంధమైన వరంగల్



జలదిగ్బంధమైన వరంగల్



జలదిగ్బంధమైన వరంగల్



కూలీలను రక్షించిన హెలికాప్టర్











వాగు ఒడ్డున మునిగిన మిర్చి నారు మళ్ళు

ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరువాగు





జలదిగ్బంధంలో జనగామ



జలదిగ్బంధంలో జనగామ





మోరంచపల్లి గ్రామంలో నలుగురు గల్లంతు




# గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు

కొడకండ్ల, జూలై 27 ప్రభాతవార్త : మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటనలో భాగంగా మండలంలోని రామవరం గ్రామ చెరువు వద్ద స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్, గ్రామప్రజలతో కలిసి పరిస్థితిని తెలుసుకుని అధికారులకుసూచనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ ఏసమస్య ఉన్నా అధికారుల దృష్టికి తన దృష్టికి తీసుకరావాలని, గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుసునతన్న నేపథ్యంలో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గ పరిస్థితులపై ప్రజాప్రతి నిధులు, అధికారులతో మంత్రి దయాకర్‌రావు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఆయాగ్రామాల పరి స్థితిని మంత్రి ప్రజాప్రతినిధులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలతో అన్ని



గ్రామాల్లో చెరవులు అలుగుపోస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తిచేశారు. అలాగే గ్రామంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు అందుబాటులోఉండి వారి కష్టాలు పాలుపంచుకోవాలని ఆదేశించారు. ఏసమస్య ఉన్నా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# భారీ వర్షాలకు ఉప్పొంగిన వాగులు.. కూలిన ఇండ్లు

బచ్చన్నపేట, జూలై 27 ప్రభాతవార్త : రోజుల తరబడి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలకేంద్రం తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి ప్రవాహంతో రోడ్లపైకి నీరు జోరుగాప్రవహిస్తు న్నాయి. మండలకేంద్రంలో గుడిచెరువు నీటితో నిండిపోయి మత్తడి పోస్తుంది. అలాగే మండలంలోని పోచన్నపేట, కట్కూరు, కొన్నె, బచ్చన్నపేట, గోపాల్‌నగర్ ఎద్దుగూడెం గ్రామాల్లో భారీ వర్షాలకు ఇల్లుకూలిపోయాయి. కొన్నె గ్రామంలో కందుకూరి శంకరయ్య, నడిమింటి సిద్ధమ్మ, బందెల అంజయ్య, వసుల ఎర్ర కనకయ్య , ఎద్దుగూడెంలో ఎద్దు అలవేలు ఇండ్లుకూలిపోయాయి. అదేవిధగా జనగామ నుంచి సిద్దిపేటకు వెళ్లే రహదారిలో భారీ వర్షాల కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. బచ్చన్నపేట నుంచి నక్కవానిగూడెం, సదాశివపేట, ఆలీంపూర్ గంగాపూర్, ఇటుకాలపల్లి రోడ్లపై నీరు భారీగా ప్రవహి స్తుండడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని పోచన్నపేట నారాయణపూర్ వాగు ప్రవహిస్తుండడంతో పోచన్నపేట వాగులో ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్లతుండగా అదుపుతప్పగా బైక్‌తోపాటు యువకులను గ్రామస్తులు కాపాడారు. నక్కవాని గూడెంకు వెళ్లే రహదారిలో వాగు ప్రవహిస్తుండడంతో అటుగా వెళ్లతున్న ఆటో నీటిలో కొట్టుకపోగా డ్రైవర్ అప్రమత్తంగా బయటకు రాగా గ్రామస్తుల సహాయంతో తాళ్లతో ఆటోను బయటకు తీశారు. ఇటుకాలపల్లిలో భారీవర్షానికి రోడ్డు తెగిపోయింది. గ్రామాల్లో ఎక్కడచూసినా పొలాలన్నీ జలమయం అయ్యాయి. భారీవర్షాల కారణంగా అవసరమైతే తప్ప బయటకు రావద్దని తహసీల్దార్ గంగా భవాని, ఎస్ఐ సతీస్ సూచించారు.

– వాగులో కొట్టుకపోయిన ఆటో...:



భారీ వర్షాల కారణంగా మండలకేంద్రం నుంచి నక్కవాని గూడెం వైపు వెళ్లుతున్న రహదారి గుండా వరద ప్రవాహంలో ఆటో కొట్టుకపోయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. చుంచనకోట గ్రామానికిచెందిన ఆటోను డ్రైవర్ తాగిన మైకంలో ఆటోను తోలుకుంటు వెళ్లుతుండడంతో ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకపోయిందన్నారు. డ్రైవర్ సురక్షితంగా బయటపడగా ఆటోలో ప్రయాణీకులు లేనందున ప్రాణనష్టం జరగలేదని, ఆటోను స్థానికులు తాళ్లతో కట్టి బయటకు తీశారని తెలిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

– జాతీయరహదారిని పరిశీలించిన డీసీపీ ఇతర అధికారులు



రఘునాథపల్లి, జూలై 27 ప్రభాతవార్త : గత నాలుగురోజులుగా కురుస్తున్న భార వర్షానికి గ్రామాల్లోని చెరు వులు, కుంటలు అలుగుపారుతున్నాయి. మండలంలోని వెల్దె, కంచనపల్లి, మండెలగూడెం, నిడిగొండ, భానాజీపేట గ్రామాల వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో వెల్దె వాగు అధికంగా వస్తుండడంతో జాతీయ రహదారి వద్ద నీరు అధికంగా ఉండడంతో జనగామ డీసీపీ సీతారాం, తహసీల్దార్ ఎండి.అన్వర్, ఎస్ఐ రఘుపతి పర్యవేక్షణ చేసి బ్రిడ్జికింద జేసీబీతో చెత్తాచెదారం తొలగింపచేశారు. అదేవిధంగా వాగులు ఉధృతగా ప్రవహి స్తుండడంతో భానాజీపేట, రఘునాథపల్లి, శ్రీమన్నారాయణపురం, మండె లగూడెం నుంచి ఊరగుంట గూడెం గ్రామాల మధ్య వాగు అధికం గారావడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఇబ్రహింపూర్ గ్రామ చెరువు మత్తడి పడటంతో పాత ఊరు, కొత్త ఊరు ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. పాతూరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా వెల్దె గ్రామంలో వాగువద్దనూతనంగా నిర్మించిన బ్రిడ్జివద్ద వరద ఉధృతికి పక్కన గండిపడే అవకాశం ఉండడంతో గ్రామసర్పంచ్ కొయ్యడ మల్లేశ్, గ్రామస్తులు కలిసి ఇసుక బస్తాలు వేసి ప్రమాదాన్ని నివారించారు. మండలంలోని చెరువులు, కుంటలు అలుగు పారుతుండడంతో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు పర్యవేక్షణ జరిపి ప్రజలను అప్రమత్తం చేశారు.

– భారీ వర్షాలకు కూలిన ఇండ్లు..:

మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. వెల్దె గ్రామంలోని ఉమ్మగోని బుచ్చమ్మ ఇల్లు కూలడంతో ప్రమాదం తప్పింది. అదేవిధంగా రాగుల మాధవి అశోక్‌ల ఇల్లు కూలి పెద్దప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# వరదలతో ప్రజలకు అవస్తలు ప్రభుత్వ వైఫల్యమే..

– డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఉమ్మడి వరంగల్‌జిల్లా నలుమూలలో వర్షం మూలంగా సంభవిస్తున్న వరదలతో ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారని, మొరంచవాగు వరద ఉధృతికి గ్రామమే మునిగిపోయిన పరిస్థితిని మనం చూస్తున్నామని, వరంగల్ నగరంలో రోడ్లపై ఐదారు ఫీట్ల లోతు నీరు ప్రవహించి ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. తొర్రూరు మండలంలో చెరువులకు గండ్లుపడే పరిస్థితి తయారైందని, జనగామ-పాలకుర్తి మధ్యలోరాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. చాలా ప్రాంతాలలో పంటచేలు నీట మునిగి రైతులకు కన్నీరు పెట్టిస్తుందని తెలిపారు. దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలో దళిత వాడలో గత ఎనిమిది నెలుగా డబుల్ బెడ్‌రూం ఇండ్లకోసం పాత ఇళ్లను ప్రభుత్వం కూల్చి వదిలిపెట్టిందన్నారు. దాదాపు 31ఇండ్లకు కనీసం నిల్వ నీడలేకుండా ఈవర్షంలో అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నారని వీటన్నింటికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధ్యత వహించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు వీరివద్ద ఏ ప్రణాళికా లేదని, కేవలం బదులకు సెలవు ప్రకటించడం అక్కడక్కడ ఏదో చేస్తున్నట్లు నటించడం పరిపాటి అయిపోయిందని ఆరోపించారు. వీరి పరిపాలన దృష్టిలోపాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు కనీస అవసరాలు తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# వర్షంలోనూ కొనసాగుతున్న సమ్మె

బచ్చన్నపేట, జూలై 27 ప్రభాతవార్త : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలలోను జీపీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల హక్కులకోసం ప్రభుత్వంతో కొట్లాడుతూ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేస్తున్నటువంటి సమ్మె గురువారం నాటికి 22వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జీపీ కార్మికులు మాట్లాడుతూ రోజుల తరబడి చేస్తున్నటు వంటి సమ్మెతో తమ కుటుంబాలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నాయని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోరికలు తీర్చాలని కోరారు. సమ్మెలో జీపీలో పనిచేస్తున్నటువంటి వివిధ శాఖల కార్మికులు పాల్గొన్నారు.

# భారీవర్షాలతో జలదిగ్బంధంలో గ్రామాలు

– కూలిన ఇండ్లు, ధ్వంసమైన రోడ్లు

జఫర్‌గడ్, జూలై 27 ప్రభాతవార్త : భారీ వర్షాలతో వివిధ గ్రామాల్లో రోడ్లన్నీ కొట్టుకపోవడంతో రాకపోకలన్నీ అంతరాయం ఏర్పడింది. గత మూడు రోజుల నుంచి వర్షం పడుతుండ డంతో చెరువులని నిండి వాగులు



నిండిపోవడంతో వరద తాకిడికి సూరారం గ్రామంలో గల డాంబర్ రోడ్డు పూర్తిగాకొట్టుకపోవడంతో గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. అదేవిధంగా జఫర్‌గడ్ పెద్దచెరువు భారీవర్షం మూలంగా ఉధృతంగా ప్రవహించడంతో వడ్డేగూడెం నుంచి వెళ్లే రహదారిలో గల కాల్వర్ట్ ఇరువైపాలు రోడ్డు కొట్టుకపోవడంతో ప్రజలు వెళ్లకుండా ట్రాక్టర్లు అడ్డుపెట్టారు. అంతేగాకుండా గ్రామానికి వచ్చే మంచినీటి పైపులైన్ సైతం వాగులోనే కొట్టుకపోవడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పాత ఇల్లు మట్టి గోడలు పూర్తిగా కూలిపోవడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇల్లులేని నిరుపేదలకు గ్రామపంచాయతీ భవనాల్లో పాఠశాలల్లో పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అంతేగాకుండా పెద్దచెరువు మత్తడి మండలకేంద్రంలోని వడ్డేగూడెం గ్రామంలో చెందిన రైతు దుద్దుల రాములు చెందిన పత్తి పై నుంచి వరద వెళ్లడంతో పూర్తిగా నీళ్లలో మునిగిపోయిందని రైతు తెలిపారు. ప్రభుత్వం ఇల్లుకూలిపోయిన వారికి, పంటపొలాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# కారు బైక్ ఢీ.. యువకునికి తీవ్ర గాయాలు



రఘునాథపల్లి, జూలై 27 ప్రభాతవార్త : హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై రఘునాథపల్లి సబ్‌స్టేషన్ ఎదురుగా కారు బైక్ ఢీకొన్న ప్రమాదం లో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. ములుగు జిల్లా మేడారం గ్రామానికిచెందిన తుపాకుల మహేందర్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై హన్మకొండ వైపు నుంచి వస్తూ రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనుకాల వస్తున్న ఏపీ 02 ఎఆర్ 1526నంబరు గల కారు ఢీకొనడంతో యువకుడు మహేందర్ కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానిక ఎస్ఐ రఘుపతి సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడిని 108ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి చికిత్సకోసం తరలించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భారీ వర్షాలకు అలుగుపోస్తున్న చెరువులు, కుంటలు



పాలకుర్తి, జూలై 27 ప్రభాతవార్త : గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈదురు గాలులకు గురువారం మండలంలోని చెరువులు, కుంటలు అలుగుపారుతున్నాయి. పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. మండలంలోని పలు గ్రామాల వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దర్దెపల్లి పాలకుర్తి రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలకు మండలకేంద్రంలోని సిద్దార్థ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలోకి నీరు చేరాయి. పొలాలు ప్రిపంటలు నీటమునిగాయి. ఈదురు గాలులకు కురుస్తున్న వర్షాలకు పాలకుర్తి నుంచి హన్మకొండ మొండ్రాయి తొర్రూరు కొడకండ్లకు వెళ్లే దారిలో చెట్లు విరిగిపడడంతో ఎస్ఐ శ్రీకాంత్ జేసీబీ సహాయంతో చెట్లను తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూశారు. భారీ వర్షాలకు పలు గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయి.పలు కాలనీలో ఇండ్లలోకి నీరుచేరాయి. మండలంలోని దర్దెపల్లికి వెళ్లే దారిలో కల్వర్టు వద్ద నీటి ఉధృతిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ భారీ వర్షాలపట్ల ప్రజలు అప్రమతనంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలన్నారు.

# జాతీయ రహదారి జలదిగ్బంధం

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ శివలింగయ్య
- ఏసీపీ ఆధ్వర్యంలో సహాయక చర్యలు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 27 ప్రభాతవార్త : పదిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని రాఘవాపూర్ గ్రామం లోని ఊరచెరువు, బానాజీకుంటలు నిండాయి. అవి మత్తడిపోయడంతో మీదికొండ క్రాస్ రోడ్డ వద్దజాతీయ రహదారిని ముంచెత్తింది. హైవే వందమీటర్ల పొడవు మేర జలదిగ్బంధంలో చిక్కుకుంది. నేషనల్ హైవేపై అడ్డంగా రెండుమీటర్ల ఎత్తుతో వర్షపు నీరు ప్రవహించడంతో హైవేకు రెండువైపులా కిలోమీటర్ వరకు ఉదయం 6గంటల నుంచి 8గంటలు దాదాపు రెండు గంటలు హైదరాబాద్-హన్మకొండ వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో సీఐ రాఘవేందర్, ఎస్ఐ నాగరాజు పోలీసుసిబ్బంది హుటాహుటిన మీదికొండ క్రాస్ వద్దకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో హైవే మధ్యలోని డివైడర్‌ను తొలగించారు. ఈ చర్యతో వాహనాలకు అంతరాయం తొలగిపోయి వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

**- పరిశీలించిన కలెక్టర్...:** మీదికొండ క్రాస్ రోడ్డు వద్ద జలమయం అయిన జాతీయ రహదారిని కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించారు. హైవేకు అడ్డంగా కిందికి



ప్రవహిస్తున్న వరదను పరిశీలించారు. హైవే కాజ్‌వే కింద తక్కువ సైజు పైపులు వేయడం వల్ల వరద ప్రవాహాన్ని అడ్డుకట్ట ఏర్పడి హైవే జలదిగ్బంధం అయ్యిందని రెవెన్యూ అధికారులు తహశీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఆర్ఐ అర్జున్, ఎంపీవో సుధీర్‌కుమార్ చెపనపడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాక మరమ్మతులు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.

పాలకుర్తి వార్త

## వరదప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ శివలింగయ్య



జఫర్‌గడ్, జూలై 27 ప్రభాతవార్త : గత మూడురోజులుగా భారీవర్షాలు పడుతుండడంతో వరద ప్రాంతాల పట్ల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మంపేట-ఏబీ తండా గ్రామాల మధ్యలో బోళ్ల మత్తడి పరిశీలించారు. వరద ప్రవాహం వల్ల రహదారి అంతరాయం కలిగిన నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ రహిత్‌సింగ్‌తో కలిసి వరద పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల మూలంగా వివిధ గ్రామాల రోడ్డు కాల్వలు గండిపడి ఉన్నాయని రహదారులపై ఎవరు వెళ్లకఉండా అధికారులు అప్రమత్తం చేయాలని అంతేగాకుండా గ్రామాల్లో భారీ వర్షాలు మూలంగా కూలిన ఇండ్లను ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు పంపించాలని ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు సూచించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మనోహర్, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## హంటర్ రోడ్డు డిగ్రీ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

- జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించిన ప్రభుత్వ చీఫ్‌విప్



ప్రభాతవార్త- హన్మకొండ ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో అనేక ప్రాంతాలు జలమైన నేపథ్యంలో న్యూశాయంపేట హంటర్‌రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ గురుకుల విద్యార్థినిలు కళాశాల హాస్టల్ భవనంలోనే చిక్కుకున్నారు. ఇప్పటికే వారికి భోజన సైకర్యాన్ని అందించిన ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్, హాస్టల్ వద్దకు వెళ్లిన ఆయన విద్యార్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎవరు ఆందోళన చెందవద్దని, అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఆయన వెంట కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, జాన్సన్, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో అండగా ఉందాం రాజకీయాలు వద్దు

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త- హన్మకొండ: ఆపత్కాలంలో అండగా ఉందామని, రాజకీయాలు వద్దని వరద ముంపు బాధితులకు సాయం చేద్దామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఎడతెరిపి లేకుండా లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాసకర్ వరద ప్రవాహ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రత్యక్షంగా సహాయక చర్యలు పాల్గొని పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా వడ్డెపెల్లి చెరువు వరద ఉధృతికి అధికారులతో కలిసి పరిశీలించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బిఆర్ఎస్ పార్టీ 61వ డివిజన్ అధ్యక్షులు రామ్‌రాజ్ ఇల్లు వర్షానికి కూలిపోగా వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. వడ్డెపల్లి సీతారామాలయం వద్ద చెట్టు కూలగా డిఆర్ఎఫ్ బృందంతో కూలిన చెట్టును తొలగించారు. అనంతరం ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని వడ్డెపెల్లి చెరువు తూము వరద కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, ఏసీపీ కిరణ్‌కుమార్, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## ఉధృతంగా ప్రహిస్తున్న వాగులను పరిశీలించిన డీసీపీ



లింగాలఘణపురం, జూలై 27 ప్రభాతవార్త : వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి చీటకోడూరు రిజర్వాయర్ గేట్లు ఎత్తడంతో యశ్వంతాపూర్ వాగునుంచి నవాబుపేట రిజర్వాయర్‌లోకి వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తున్నందున జనగామ నుంచి పాలకుర్తి వెళ్లే పటేల్‌గూడెం క్రాస్‌నుంచి పాలకుర్తి మండలం వెళ్లే దారి కుందారం, కిష్టగూడెం, చీటూరు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అధికంగా వస్తుండడంతో జనగామ డీసీపీ సీతారాం లింగాలఘణపురం మండల ఆర్ఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షించి ప్రజలను అప్రమత్తం చేశారు.

## పర్వతగిరి ఎస్ఐని రియల్ హీరో అంటున్న కల్లెడ గ్రామస్తులు

పర్వతగిరి, జూలై 27, ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పర్వతగిరి మండలంలోని కల్లెడ ప్రాంతంలో నిన్నటి రోజున రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 285 సెంటీ మీటర్ల వర్షపాతం కురవడంతో కల్లెడ రిజర్వాయర్‌లోకి చుట్టుపక్క ప్రాంతంలోని వరద నీరు భారీ స్థాయిలో వరద నీరు చేరుకోవడంతో రిజర్వాయర్‌కి గండి పడే ప్రమాదం గుర్తించిన పర్వతగిరి ఎస్ఐ వీరభద్రం గత రాత్రి నుండి ఉదయం ఐదు గంటల వరకు తన సిబ్బంది, స్థానికులతో కలిసి తక్షణ చర్యలకు సిద్ధపడి రిజర్వాయర్ నుండి నీరు బయటికి వెళ్లే మార్గాన్ని సుగమం చేయడంతో కల్లె గ్రామాన్ని ముంపుకు కాకుండా కృషి చేయడంతో పర్వతగిరి ఎస్ఐ రియల్ హీరో అంటూ కల్లెడ గ్రామస్తులు జేజేలు పలకడమే కాకుండా పర్వతగిరి ఎస్ఐ అభినందిస్తూ వరంగల్ కమీషనర్ ఏవి రంగనాథ్‌కు ప్రజలు సంక్షిప్త మెసేజ్ పంపిస్తున్నారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఎస్ఐని వరంగల్ కమిషనర్ అభినందించారు.

## బర్రెకు వినతిపత్రం అందచేసిన జీపీ కార్మికులు



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 27 ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం జీపీ కార్మికులు బర్రెకు వినతిపత్రం అందచేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జేఏసీ మండల అధ్యక్షుడు కందాలోజు రాజు మాట్లాడుతూ నిత్యావసర ఖర్చులు పెరిగి చాలీచాలని జీతాలతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనం 19వేలు అమలు చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దుచేసి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా పదిలక్షలు ప్రకటిస్తూ తక్షణమే జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలు తీర్చాలంటు 22రోజులుగా సమ్మెచేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడితోపాటు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోజీపీ కార్మికుల మండల జేఏసీ కార్యదర్శి రావుల జగన్నాథం కాసాని పెద్దులు, ఇస్తాపత్ రాజశేఖర్ రాజు, అనిల్, లాజర్, బోసు రాజేంద్రప్రసాద్, కుంభం రాజు, వినయ్, గుర్రం పెంటమ్మ, గోవిందు లక్ష్మీ, సింగపురం కొమురమ్మ, పీరమ్మ పాల్గొన్నారు.

# మోరంచ బాధితుల వద్దకు వెళ్తుంటే..!

- -చలివాగు దాటనివ్వడాయే..!
- -మంత్రి సత్యవతి రాథోడ్ ఆవేదన

పరకాల, జులై 27, ప్రభాతవార్త

పరకాల- భూపాలపల్లి రహదారిలో మోరంచవాగులో ఆ గ్రామం మునిగిపోవడంతో సందర్శించడానికి బయలుదేరిన మంత్రి సత్యవతిరాథోడ్‌ను పరకాల శివారులోని చలివాగు దాటనివ్వలేదు. బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి వరద ఉధృతి తిరిగి అనర్థాలను కల్పించింది. ఈ క్రమంలో మంత్రి సత్యవతిరాథోడ్ రోడ్డు మార్గం ద్వారా రాగా పరకాల శివారులోని చలివాగు దాటలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆమె ముఖ్యమంత్రి కేసీఆర్



ఆదేశాల మేరకు తాను మోరంచ ప్రాంతానికి వెళ్లాల్సి ఉండగా వరద ఉధృతి వల్ల దాటలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాల్వలో కొట్టుకుపోయి వ్యక్తి మృతి..

భూపాలపల్లి రూరల్, జూలై 27, ప్రభాతవార్త



మండలంలోని కొంపల్లి గ్రామంలో వరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన జోగు భిక్షపతి(38) చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్నట్లు తెలిసింది. వివారల్లోకి వెల్తే..ఉద్యోగరీత్యా తెల్లవారు జామున ఇంటి నుండి బయలుదేరి రోడ్డు మార్గాన నడుచుకుంటూ వెళుతుంటే కొంపెల్లి గ్రామంలోని కల్వర్టు దాటుతుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయి మోరీలో చిక్కుకొని మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య, ఒక కూతురు ఉన్నట్లు తెలిసింది. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు తెలిపారు.

## గణపురం మండలంలో జలదిగ్బంధంలో 10గ్రామాలు

గణపురం, జూలై 27, ప్రభాతవార్త



గణపురం మండలంలోని మోరంచవాగు పరివాహక ప్రాంతాలైన నగరంపల్లి, ధర్మరావుపేట, బసవరాజుపల్లి, అప్పయ్యపల్లి, సతీరాంపూర్, కొండంపల్లి, కొండాపూర్, పరశురాంపల్లి, కేటీకే ఓసి శ్రీ మాధవరావు పల్లి గ్రామాలు మోరంచవాగు ఉధృతంగా ప్రవహించడంతో జలదిగ్బంధంలో మునిగిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వెంకటాపురం మండలం బుర్గాపేట, పెద్దాపూర్, ధర్మరావుపేట గ్రామాల చెరువు కట్టలు పూర్తిగా తెగిపోవడంతో సరస్సులోని నీరుపెద్ద ఎత్తున గ్రామాలలోకి చేరుకుంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురై గ్రామాలలో ఎత్తయిన ప్రదేశాలకు వెళ్లి ఇంటిపైన తలదాచుకున్నారు. ఎటువైపు నుండి ఏప్రమాదం పొంచి వస్తుందనే భయంతో గ్రామాలలోని ప్రజలు బిక్కుబిక్కున గడిపారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామాలలోని ప్రజలకు ఆయొక్క చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మోరంచవాగు పరిసర ప్రాంతాలైన ప్రజలు వేడుకుంటున్నారు. గ్రామాలలోకి వచ్చిన వరద ఉధృతికి గ్రామాలలోని రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

## ప్రజలు అకాల వర్షాలకు అధైర్యపడవద్దు

వీణవంక, ప్రభాత వార్త:

భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పంటలు నీటమునిగిన ప్రజలు అధైర్యపడవద్దని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని వాగు అతి భారీ వర్షానికి ఉధృతంగా పారుతున్న సందర్భంగా ఆ ప్రాంతాన్ని, మండల కేంద్రంలోని మురుగు నీటి కాలువల వెడల్పు చేసే ప్రాంతాలను ఆయన గురువారం స్వయంగా పరిశీలించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో నీట మునిగిన ప్రాంతాలను సందర్శించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. చెరువులు, కుంటలు దగ్గరికి వెళ్ళకూడదని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వీణవంక సర్పంచ్ నీల కుమారస్వామి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, నాయకులు గొడుగు రాజు, క్రాంతి, తాళ్ళపల్లి మహేష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను గురువారం హైదరాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి మొక్కను అందించారు. రామగుండం కార్పొరేషన్‌కు నిధులు త్వరగా మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రిని కోరారు.

## వాన..వరద..

మొగుళ్లపల్లి, జూలై 27, ప్రభాతవార్త



గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, చెరువులు నిండు కుండల ఉన్నాయి. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎస్ఐ జాడీ శ్రీధర్ తన సిబ్బందితో గ్రామాల్లోని, వరద ప్రాంతాల్లో పర్యటించి, వాగులు, చెరువుల్లోకి ప్రజలు వెళ్లకుండా వాటి వద్ద పోలీస్ సిబ్బందిని ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజల సహాయంలో రోడ్లపై విరిగిన చెట్లను తొలగించారు.

## గణపసముద్రం సరస్సు కట్ట రక్షించాలని మైసమ్మ తల్లికి పూజలు

గణపురం, జూలై 27, ప్రభాతవార్త



గణపురం మండలకేంద్రంలోని కాకతీయులు నిర్మించిన గణపసముద్రం సరస్సు మత్తడి ఉధృతంగా 35ఫీట్ల ఎతుత్తుండి పడడంతో సరస్సు కట్ట రక్షణ కోసం గురువారం మైసమ్మ తలిలన దేవాలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి, గణపసముద్రం సరస్సులో పసుపు కుంకుమలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోచమ్మతల్లి ఆలయ నిర్మాణ పునఃప్రతిష్ఠాపన అధ్యక్షులు నాగపూరి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, బోనాల రాజమౌళి, మాజీ సర్పంచ్ కట్ల శంకర్, గుర్రం తిరుపతి గౌడ్, పోతర్ల మల్లిఖార్జున్, కొయ్యల గౌతమ్ గౌడ్, బోయిని సాంభయ్య, పాశికంటి రామకృష్ణ, శనిగరపు రాజేందర్, రాగుల అశోక్ పాల్గొన్నారు.

## ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అధికారులు అండగా నిలవాలి

### - బిఆర్ఎస్ రామగుండం ఆశావాహులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 3, 22, 33 డివిజన్‌లలో వరదల వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అధికారులు అండగా నిలవాలని బిఆర్ఎస్ రామగుండం ఆశావాహులు కందుల సంధ్యారాణి, మిర్యాల రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కొంకటి లక్ష్మినారాయణ, బయ్యప్ప మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం రావడానికి ముందు చేపట్టాల్సిన చర్యలు కాలువలు సీల్ట్ తీయడం కానీ, కాలువల మరమ్మత్తులు సకాలంలో చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి, కార్పొరేషన్‌లో చాలా డివిజన్లలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలదిగ్బంధంలో చిక్కుకున్న ఆటో నగర్, మోబిన్ నగర్ కాలనీ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బి థర్మల్ యాజమాన్యం తప్పిదం వల్లనే ఇంతటి గోరం జరిగిందని అన్నారు. యాష్ ప్లాంట్ కాంట్రాక్టర్ అతని స్వార్ధ ప్రయోజనాలకు అధిక లాభాలను అర్జించడానికి, నిబంధనలకు విరుద్ధంగా యాష్ తీసుకెళ్లడం వలన ఈ పరిస్థితి తలెత్తిందని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా యాష్ ప్లాంట్‌లోని బూడిదను తరలించడం వల్ల ప్రజలు ఇండ్ల కాళీ చేసి పునరావాస ప్రాంతానికి తరలివెళ్లాల్సిన పరిస్థితి ఆటోనగర్, మోబిన్ నగర్‌లలో ఏర్పడిందని అన్నారు. ప్రజలకు జరిగిన నష ఆటలపై కలెక్టర్ విచారణ జరిపి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేటికే 1వ గని ఫిట్ సెక్రటరిగా శ్రీనివాస్

కోల్‌బెల్ట్, జూలై 27, ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఫిట్ సెక్రటరిగా మాటేటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గని ఆవరణలో భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, కేంద్ర కమిటీ డిప్యూటి జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేసి, గని సమస్యలపై రానున్న రోజులలో చేపట్టనున్న కార్యాచరణ రూపొందించారు. అనంతరం ఫిట్ కార్యదర్శిగా రెండవ సారి మాటేటి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. గత కొన్నేళ్లుగా ఏఐటియుసిలో క్రియాశీలకంగా పనిచేయటంతో పాటు గని కార్మికుల సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కరించటంతో పాటు కార్మికులతో కలసి పనిచేసిన అనుభవం కలిగి ఉన్నందున మరో సారి ఎన్నికయ్యారు. కాగా మాటేటి శ్రీనివాస్ ఫిట్ కార్యదర్శిగా మరో మారు ఎన్నిక కావటం పట్ల గనికి చెందిన నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు. అదే విధంగా అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులుగా ఎండి హైమద్‌పాషా, కొంరయ్య, గూడెల్లి ఐలయ్య, షిఫ్టు ఇంచార్జులుగా వసంత్, సాంబశివరావు, దేవా, సదయ్య, బండారి శ్రీనివాస్, రాములు, బాలు, అశోక్, రామస్వామి, పర్వతాలు, రాజారాం తదితరులు ఎన్నికయ్యారు..

## మోరంచపల్లి గ్రామంలో నలుగురు గల్లంతు..?

భూపాలపల్లి రూరల్, జూలై 27, ప్రభాతవార్త



జిల్లాలో గురువారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మోరంచవాగు ఉప్పొంగి ప్రవహించింది. వాగుకు సమీపాన ఉన్న గ్రామానికి వరద ఉధృతి పెరిగి తెల్లవారేసరికి గ్రామంలోని ప్రజలు ఇంటి పైకప్పులు ఎక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మమ్మల్ని రక్షించాలని ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను వుడుకున్నారు. ప్రధాన రహదారిపై నిత్యం వచ్చి పోయే వాహనాలు మోరంచవాగు ఉధృతికి పరకాల నుండి భూపాలపల్లికి వచ్చే వాహనాలు ఆగ్రామంలో ఆగాయి. చూస్తుండగానే గ్రామంలో ఆయన లారీలు సైతం నీట మునిగాయి. మధ్యాహ్నం వరకు జిల్లా యంత్రాంగం పోలీస్, రెవెన్యూ సహాయక చర్యల్లో భాగంగా తాత్కాలిక బోట్లను ఏర్పాటు చేసి గ్రామంలో చిక్కుకున్న ప్రజలకు ఆహారం మంచినీళ్ల సదుపాయం ఏర్పాటు చేశారు. కొంతమందిని బోటు ద్వారా రోడ్డు మార్గానికి చేర్చారు. వరదల్లో గొరె ఓదిరెడ్డి, గొరె వజ్రమ్మచ గంగిడి సరోజన,గ డ్డం మహలక్ష్మీలు చిక్కుకున్నారు. మధ్యాహ్నం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ద్వారా 2హెలికాప్టర్లు వచ్చి మోరాంచవాగు చుట్టు పక్కల మరియు గ్రామంలో చెక్కర్లు కొట్టి చిట్యాల మండలంలోని నైన్‌పాక గ్రామంలో వాగులో చిక్కుకున్న ఆరుగురిని రక్షించి సురక్షిత ప్రదేశానికి చేర్చినట్లు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది.

## అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో రాళ్ళవాగు వరద ప్రవాహం జగ్గాసాగర్ మానుపురి వద్ద గేట్లను అత్యవసరంగా తెరిపించడానికి కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు విద్యుత్ అధికారులను అప్రమత్తం చేయడం వల్ల పెనుముప్పు తప్పింది. వివరాల్లోకి వెళితే..జగ్గాసాగర్ రూరల్ ఫీడర్ ద్వారా మానుపురి వాగు వరద కాలువలో కలిసే చోట ఏర్పాటు చేసిన గేట్లకు విద్యుత్ సరఫరా జరుగుతుంది.. అయితే సంబంధిత ఫీడర్ బ్రేక్‌డౌన్ మూలంగా క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను అప్రమత్తం చేశారు. అప్పటికే భారీవరద ప్రవాహంతో వరద కాలువ నిండు కుండలా మారి పంటపొలాలను మారి పంటపొలాలను ముంచెత్తే పరిస్థితి నెలకొంది.

# ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి-అత్యవసరమైతేనే బయటకు రావాలి

**-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**

*మహబూబాబాద్, జూలై27, ప్రభాతవార్త*



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని నిజాం చెరువు, రాళ్లవాగు, బంధం చెరువు వరద ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు పలు సూచనలు చేశారు. ఈ సంరద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాత్రి కురిసిన భారీ వర్షానికి అటు ప్రజలను, ఇటు అధికారులను అప్రమత్తం చేస్తూ తెల్లవారే వరకు కంటికి కునుకు లేకుండా ప్రతి కాలనీల్లో పర్యటించి ప్రజలకు జాగ్రత్తలు చెప్పడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని జలపూజ చేయడం జరిగిందన్నారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని కాలయాపన కోసం బయటకు వచ్చి ప్రమాధాలకు గురికావోద్దని సూచించారు. విద్యాలయాలకు సెలువులు ఉన్నందున పిల్లలను బయటకు వెళ్లనీయకుండా ఇంట్లో ఉండేవిధంగా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్థంభాలను తాకవద్దని తెలిపారు. విద్యుత్ స్థంభాలు విరిగిన చోట వెంటనే యుద్ధప్రాతిపదికన పునరుద్దరించాలని అధికారులను ఆదేశించామన్నారు. కాలనీవాసులు ఎవరు కూడా అధైర్యపడొద్దని తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి.ఫరీద్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, కర్పూరపు గోపి, వెంకట్రాం, అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

*సీరోలు, జూలై27, ప్రభాతవార్త*



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీరోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై రమాదేవి అన్నారు. గురువారం ఎస్సై వరద ఉధృతి ఉన్న ప్రాంతాలలో సిబ్బందితో కలసి పర్యటించి ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయించారు. గ్రామాల్లో ప్రవహించే వాగులు, వంకలు, చెరువుల వద్దకు ప్రజలు ఎవరుకూడా వెళ్లోద్దన్నారు. రహదారులపై ప్రవహించే నీటి ప్రవాహాన్ని దాటడానికి ప్రయాణికులు సహాసం చేయొద్దన్నారు. విద్యుత్ స్థంభాలకు విద్యుతనప్రవహించే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామస్థులు ఎవరుకూడా చెరువుల వద్దకు చేపలు పట్టడానికి వెళ్లోద్దన్నారు. సీరోలు నుండి చింతపల్లికి వెళ్లేదారిలో మొండివాగు, తాళ్లసంకీస వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేదించడమైందని అత్యవసర పరిస్థితుల్లో పోలీస్‌వారిని సంప్రదించాలని తెలిపారు.



**-కులిన చెట్టు:** కాగా మండలంలోని కాంపల్లి గ్రామంలో సాతాని యాదమ్మ ఇంట్లో ఉన్న వేప చెట్టు రాత్రి గాలివానకు కూలి నీరుటి నాగరాజు అనే వ్యక్తి ఇంటిపై పడగా ఎలాంటి ప్రమాధం జరుగలేదు. దాని ప్రక్కనే ఉన్న భారీ చింతచెట్టు మొదలు పుచ్చిపోయి ఉన్నందున గ్రామపెద్దలు, అధికారులు స్పందించి ప్రమాధం జరుగక ముందే తగు చర్యలుతీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు.

## అలుగు పోస్తున్న గార్ల పెద్ద చెరువు

*గార్ల, జులై27 ప్రభాతవార్త:*



అల్పపీడనంతో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా మోస్తరు నుండి భారిగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు పొంగుతూ వరదనీరు భారిగా గార్ల పెద్ద చెరువుకు చేరుతుండటంతో నిండుకుండలా చెరువు వరద నీటితో పరవళ్ళు తొక్కుతు గురువారం అలుగు పోసింది. మండలంలో, పైప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో పంట పొలాలు, చెక్‌డ్యామ్‌లు, చెరువులకు వరద నీరు భారిగా చేరుతుంది. గార్ల పాకాల యేరు వరదనీటితో చెక్‌డ్యాం మీదుగా పొంగి ప్రవహిస్తుంది. దీంతో గార్ల నుండి రాంపురం, మద్దివంచ పంచాయితీ గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయినాయి. ఎట్టకేలకు ఎదురు చూస్తున్నా గార్ల పెద్ద చెరువు అలుగు పడటంతో గార్ల చెరువు ఆయకట్టు రైతులు ఊపిరిపీల్చు కొని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై జూలై మాసంలోనే చెరువు అలుగు పడటంతో ఈ చెరువు కింద వరి పంటకు డోకాలేదని రైతులు భావిస్తున్నారు. బయ్యారం పెద్ద చెరువు నిండి అలుగు పడి కమలయ కట్టు, ఎర్ర కాల్వ ద్వారా నిండుగా వరదనీరు సమృద్ధిగా రావడంతో గార్ల చెరువు ఒక్కసారిగా అలుగు పడింది. గార్ల చెరువు అలుగు పోయడంతో చూడటానికి సమీప ప్రాంతాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి వీక్షిస్తున్నారు. అలుగు నీటి వరదతో చలివాగు, పీతల వాగులు జోరుగా ప్రవహిస్తున్నాయి. దీంతో అప్పసముద్రం, గండి చెరువులకు వరదనీరు చేరనుంది. కురుస్తున్న వర్షాలకు కొండలమ్మ చెరువు, పోచారం, పుల్లూరు చెరువులు, సెనగకుంట, రాంపురం, మద్దివంచ ఊర చెరువులకు వరదనీరు చేరనుంది. ఈ వర్షాలకు పోసిన నార్లకు చెరువు నిండటంతో వరి పంటల సాగుకు అనుకూలంగా మారనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వరదనీటి ప్రవాహంతో నిలిచిన రాకపోకలు

*గార్ల, జులై27 ప్రభాతవార్త:*





కురుస్తున్న వర్షాలకు నలుమూలల వరదనీటితో రోడ్లపై జోరుగా ప్రవహిస్తుండటంతో బుధవారం రాత్రి నుండియే ఇతర మండలాల, గ్రామాల నుండి మండల కేంద్రానికి ఎక్కడి రాకపోకలు అక్కడే నిలిపోయాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో రాంపురం గ్రామానికి సమీపంలో ఉధృతంగా వరదనీటితో చెక్‌డ్యాం మీదుగా పొంగి ప్రవహిస్తుండగా వైకుంఠ దామం, పంటపోలాలు మునిగిపొయి సత్యనాంాయణ పురం వెళ్ళే రహదారి మీదుగా ప్రవహిస్తుంది. గార్ల డోర్నకల్ రహదారి మార్గంలో బంధంవాగు బ్రిడ్జిమీదుగా ఉదృతంగా ప్రవహిండం, వయాపోచారం మీదుగా ఖమ్మం వెళ్ళే రహదారి మార్గంలో గోపాలపురం సమీపంలో గంగమ్మతల్లి గుడివద్ద వరదనీరు రోడ్డుమీదుగా ప్రవహించడంతో చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా రైల్వేఅండర్ బ్రిడ్జి వరదనీటితో నిండిపోవడంతో మండల కేంద్రానికి జీవంచిపల్లికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నలుమూల వరదనీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో పోలీస్, రెవిన్యూ, గ్రామపంచాయితీ, సంబందిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు వాహనదారులు, బాటసారులు రాకపోకలు సాగించకుండా తగు చర్యలు చేపట్టి సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. మహిళలు గంగమ్మతల్లికి కుంకుమ, పసుపులు చెల్లించి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి గంగమ్మతల్లి శాంతించాలని కోరుకున్నారు.

## జలదిగ్బంధంలో రాంపురం ఎస్సికాలనీ

*గార్ల, జులై27 ప్రభాతవార్త:*

పాఖాలయేటి వరదనీరు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం గ్రామంలోని లోతట్టు ఎస్సికాలనీకి వరదనీరు చేరడంతో జలదిగ్బందంలో చిక్కుకుంది. గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సమీపంలోని పాఖాలయేరు వరదనీటితో పొంగి ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతమైన ఎస్సికాలనీకి వరదనీరు చేరాయి. రెవిన్యూ, గ్రామపంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు మందస్తు జాగ్రత్తగా కాలనీ వాసులను ఇండ్లను ఖాళీచేయించి పంచాయితీ కార్యాలయంలో ఆశ్రయం కల్పించి వారికి కావాల్సిన వస్తువులు, భోజనం అందిస్తున్నారు. వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ రాంపురం గ్రామంలో లోతట్టులో ఉన్న ఎస్సి కాలనీని సందర్శించి అధికారులు తీసుకుంటున్న జాగ్రత్త చర్యలను పర్యవేక్షిస్తు వరదనీటిని ఎప్పటికప్పుడు అంచనావేస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలని తగు సూచనలు సలహాలు చేశారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: కొండపల్లి



*మహబూబాబాద్, జూలై27, ప్రభాతవార్త*

రాత్రి కురిసిన భారీ వర్షానికి జిల్లాలోని పలు వాగులు, వంకలు పొంగి పోర్లుతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు నాయకులతో కలసి పరిశీలించారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని మున్నేరువాగు వద్ద మహబూబాబాద్-నర్సంపేట మద్య రాకపోకలు నిలిపివేయడంతో అట్టి వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనంతగా వర్షాలు కురువడంతో వరద ఉధృతి పెరిగిందని ప్రజలు వాగులు దాటడానికి సహసాలు చెయొద్దని సూచించారు. ప్రయాణికులు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల రాత్రి కురిసిన వర్షానికి రాకపోకలు పూర్తిగా బంద్ చేశారన్నారు. కాగా వర్షాలతో పలు కాలనీల్లో గుడిసెలు కూలిపోయాయని అట్టి ప్రాంతాల్లో అధికారులు పర్యటించి వారికి తక్షణమే ఆర్థికసాయం చేసి ఇంటి నిర్మాణం చేపట్టి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఎటువంటి అపాయం కలుగకుండా కృషిచేసిన జిల్లా ఎస్పికి, పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పిట్టల రాము, పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో రాకపోకలు బంద్

*మహబూబాబాద్ రూరల్, జూలై27, ప్రభాతవార్త*



భారీ వర్షాల కారణంగా మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం(కొత్తూరు) గ్రామం నుండి మహబూబాబాద్‌కు వెళ్లే మార్గంలో రాకపోకలు బంద్ అయ్యాయి. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వి.ఎస్ లక్ష్మీపురం గ్రామంలోని చెరువు మత్తడి పోసిన కాలువ ఉధృతి భారీగా పెరుగడంతో రోడ్డు పూర్తిస్థాయిలో కమ్ముకుంది. ఆ గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లడం గాని, ఆ గ్రామానికి వెళ్లాలన్నా రాకపోకలు పూర్తిగా బంద్ కావడంతో చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అత్యధికంగా రెండురోజులుగా భారీ వర్షం పడడంతో మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, వాగులు, కుంటలు నిండిపోగా గ్రామంలో ఉన్న యువకులు చేపల వేటకు వెళ్తున్నారు. చెక్‌డ్యాంలను నిర్మిస్తే ఇట్టి పరిస్థతి తలెత్తదని గ్రామ సర్పంచ్ పర్కాల వెంకన్న, గ్రామ యువకులు అధికారులను కోరారు.

## ప్రజలు చేపల వేటకు వెళ్ళొద్దు



*కురవి, జూలై27, ప్రభాతవార్త*

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని పలు వాగులు, వంకలు మత్తడి పొస్తున్నాయని దీంతో ప్రజలు చేపల వేటకు వెళ్తున్నారని ఎవరు కూడా వెళ్లోద్దని మండల అధికారులు కోరుతున్నారు. రోడ్లపై నీరు చేరడంతో అధికసంఖ్యలో ప్రజలు చేపలవేటకు వెళ్తున్నారని తద్వారా నీటి ఉధృతికి కొట్టుకపోయే ప్రమాధం ఉందని ఎవరు కూడా అలాంటి సహసాలకు పాల్పడోద్దని సూచించారు.

# నీటి ఉధృతిలో.. "అన్నదమ్ములు గల్లంతు,మృత్యువాత"

**ఒడిశధిన ఖర్మకు హాజరై తిరిగివస్తున్న క్రమంలో రోడ్డు దాటే ప్రయత్నంలో మృతి**
**-గాలింపుతో మృతుల శవాలు లభ్యం**
**-పోచంపల్లిలో తీవ్ర విషాదం**

నెల్లికుదురు(పెద్దవంగర), జూలై 27, ప్రభాతవార్త



జిల్లాలో కురుస్తున్న వర్షాలతో చెరువులు,కుంటలు నిండి జలకళ నెలకొన్న వేళ మండలంలోని పోచంపెల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరు తిరుమలగిరిలో దశధిన ఖర్మకు హాజరై తిరిగివస్తున్న క్రమంలో రోడ్డు దాటే ప్రయత్నంలో రోడ్డుపై వస్తున్న నీటి ఉద్రుతిలో ఇద్దరు వ్యక్తులు గల్లంతు, మృత్యువాతపడగా, బుధవారం రాత్రి జరుగగా, గురువారం మృతిచెందిన ఇద్దరు శవాలను వెలికితీసిన విషాద సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పెద్దవంగర మండలం పోచంపెల్లి గ్రామానికి చెందిన పిండి శ్రీను తండ్రి బుచ్చాలు (35), పిండి యాకయ్య తండ్రి సోమనర్సయ్య (40) మృతులు సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి తమ బంధువైన కడారి యాకయ్య ఇటీవల మృతి చెందగా, 10వ రోజు కార్యక్రమం (దశధిన ఖర్మకు) తన కుటుంబాలతో సహ వెళ్లారు. దశధిన కార్యక్రమం ముగిసిన తరువాత తమతో వచ్చిన మృతుల భార్యలు ఇద్దరు ఇంటివద్ద పని ఉందని వెంటనే ఇంటికి పోచంపెల్లికి తిరిగిరాగా, మృతులు మాత్రం అక్కడే ఉండి కొద్ది సమయం తరువాత వస్తామని ఉండి ఆలస్యంగా ఇంటికి పోచంపెల్లికి తిరుగు ప్రయాణంలో తిరుమలగిరిలో జగద్దరిగుట్టనుండి తొర్రూరుకు వస్తున్న బస్సులో ఎక్కి వస్తున్నారు. ఈ క్రమంలో పోచంపెల్లికి వచ్చే దారిలో ఉన్న గంట్లకుంట గ్రామం దాటిన తరువాత కోళ్ళఫారం వద్దకు బుధవారం రాత్రి అందదా 7గంటల సమయంలో అప్పటికే భారీగా కురుస్తున్న వర్షంతో రోడ్డుతెగి బస్సు వెళ్ళలేని స్థితిని గమనించిన సదరు బస్సు డ్రైవర్ బస్సును వెనుకకు తిప్పుకుని వెళ్ళిపోవడంతో, అన్నదమ్ములు ఇరువురు అక్కడే దిగి రోడ్డుపైనుండి నీరు ప్రవహిస్తున్న నీటి ఉద్రుతిని అంచనవేయలేక రోడ్డును దాటే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు వారు ఇరువురు నీటిలో కొట్టుకుపోయారు. కాగ గురువారం పోచంపెల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పొలం వద్దకు వెళ్ళగా రోడ్డుకు కొంత దూరంలో తాటి చెట్టుకు ఓ మృతదేహం, తాటి చెట్టుకు కొద్ది దూరం మరో మృతదేహంలను కనిపించాయి. అప్పటికే సమాచారం అందిన పోలీసులు సంబంధిత మృతదేహాలు బైటకుతీసి తల్లితండ్రులను పిలిపించి పరిశీలించగా మృతులు పిండి శ్రీను, పిండి యాకయ్యలుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కాగ మృతుల తండ్రులు పిండి బుచ్చాలు, పిండి సోమనర్సయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తొర్రూరు వార్త

## మండలంలో పొంగుతున్న వాగులు,చెరువులు

**రోడ్లపై పారుతున్న నీరు**

**ప్రమాధాలు జరుగుకుండ అధికారులు అప్రమత్తం**

నెల్లికుదురు, జూలై 27, ప్రభాతవార్త



మండలంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటి బుధవారం కురిసిన భారీ వర్షానికి మండలంలోని వివిధ గ్రామాల చెరువులు,వాగులు పొంగి మత్తడ్లు పోస్తున్నాయి. దాదాపుగా మండలంలోని అయా గ్రామాల చెరువుల్లో ఒక్కసారిగా నీరు చేరడంతో నీటితో చెరువులు కళకళలాడుతున్నాయి. మానుకోట,నెల్లికుదురు రహదారిలో మదనతుర్తి, ఆలేరు రోడ్లపై నీటి ఉద్రుతి కావడంతో రాకపోకలకు అంతరాయం నెలకొంది, అదే విదంగా నెల్లికుదురు,బ్రాహ్మణ కొత్తపెల్లి, కొమ్ములవంచ గ్రామాల మద్య ఉన్న ఆకేరువాగు తీవ్ర ఉగ్రరూం దాల్చడంతో ఆకేరువాగుపై నిర్మించిన బ్రిడ్జికి సమానంగా నీరు ప్రవహిస్తుండం,నెల్లికుదురు వైపుగా,కొమ్ములవంచ వైపుగా ఉన్న రోడ్లు జలమయం కావడంతో అధికారులు,ప్రజాప్రతినిధులు అప్రమత్తమై బ్రిడ్జివైపు ఎవ్వరు వెళ్ళకుండ రోడ్డుపై ముళ్ళకంచెను వేశారు. గత ఎన్నో సంవత్సరాల క్రితం వచ్చిన ఎల్లేరు ప్రస్తుతం రావడంతో గంగమ్మ తల్లి ఉగ్రరూపాన్ని చూడడానికి ప్రజలు తండోపతండాలు వెళ్ళి కుంకుమ,కొబ్బరి కాయలు చెల్లించారు. మండలంలోని వివిద గ్రామాల్లో వర్షానికి 10 ఇండ్లు నెలమట్టమైనట్లు సమాచారం.

## మత్స్యకారులు చేపలవేటకు వెళ్ళొద్దు

ఇనుగుర్తి, జూలై 27, ప్రభాతవార్త



గత నాలుగు రోజులగా కురిస్తున్న భారీ వర్షాల పద్దున్నందున ఎవ్వరు మత్స్యకారులు చేపలవేటకు వెళ్ళొద్దని నెల్లికుదురు ఎస్ఐ క్రాంతికిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చిన్ననాగారం గ్రామంలో మత్తడి పోయడం వలన నెల్లికుదురు, కేసముద్రం ప్రధాన రహదారి రాకపోకలు బంద్ అయ్యాయని, ప్రజలు గమనించి రోడ్డుపై ఉద్రుతి తగ్గేవరకు ప్రయాణాలు కానీ, మత్స్యకారులు చేపలవేటకు వెళ్ళొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, ఏఎస్ఐ వెంకన్న, కార్యదర్శి వేద రాజేశ్వర్,వార్డు సభ్యులు హరిప్రసాద్, కారోబార్ యాకన్న,బానోతు బాలునాయక్, బండారి జంపయ్య,కురుమల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు,జులై 27,ప్రభాతవార్త



భారి వర్షాలు పడుతున్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటికి రావొద్దని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మున్సిపల్ కమిషనర్ సరస్వతిలు తెలిపారు. బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షాలు రోడ్లపై చెట్లు పడిపోవడంతో వెంటనే జేసిబితో చెట్లను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చేశారు. అదే విధంగా 13వ వార్డులో కులిపోయే పరిస్థితులో ఉన్న ఇండ్లలో నివాసం ఉంటున్న వాళ్ళను పునరావాస కేంద్రాలకు తరలించారు. చెరువు సమీపంలో నివాసం ఉంటున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో 21 కుటుంబాలను స్థానిక ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు తరలించి వారికి భోజన సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లను జేసిబితో కూల్చివేసినట్లు తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటి పరిధిలో ఉన్న ప్రజలు ఏ సమస్యలున్న మా దృష్టికి అధికారులదృష్టికి తీసుకరావలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజ, సంగీత రవి, యమునా జంప, సునిత జైసింగ్, గజానంద్, అలివేలు, దొంగరి రేవతి శంకర్, కొలుపుల శంకర్, మాధవి అనిల్, కోఆప్షన్ సభ్యులు గుండాల యాకాంత నర్సయ్య, కుర్ర కవిత శ్రీనివాస్, మహ్మద్‌జలీల్, జలకం శ్రీనివాస్, దేవేందర్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డికి పరామర్శా

నెల్లికుదురు,జూలై 27,ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి అనారోగ్యం బారినపడిన స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డిని మండల యాదవసంఘం అధ్యక్షులు బొల్లు లింగమూర్తితోపాటు పలువురు,జడ్పిటీసి స్వగ్రామం అలేరు స్వగృహంలో కలుసుకుని పరమర్శించి ఆరోగ్య విషయాలపై చర్చించి, త్వరగా కోలుకొవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి

తొర్రూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త



నిరవధికంగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లో నీరు నిల్వ ఉంటుందని తద్వారా ప్రమాధాలు జరిగే అవకాశం ఉందని నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని జాటోతు శ్రీను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని నాంచారిమదూరు గ్రామంలో ఖమ్మం-వరంగల్ హైవే ప్రక్కన గత ఐదు సంవత్సరాల క్రితం ఇళ్లు నిర్మించుకోగా వర్షాలతో ఇంటిచుట్టూ నీరు చేరి ఇబ్బందులు పడుతున్నామని వాపోయాడు. మాసారుకుంట వాగు పంటపొలం పూడ్చివేయడం వలన నీరు తమ ఇంటిచుట్టూ చేరుతుందన్నారు. ఇంట్లో నీరు చేరి నానా ఇబ్బందులు పడుతుంటే గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు, పాలకులు ఎవరుకూడా పట్టించుకోవడంలేదని ఆరోపించాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇంటిచుట్టూ నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరాడు.

## ప్రజాసేవలో మదర్ ఆర్గనైజేషన్

తొర్రూరు రూరల్, జూలై27, ప్రభాతవార్త



గత వారం రోజుల నుండి నిరవధికంగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని గుర్తూరు గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ క్రమంలో గురువారం గ్రామానికి చెందిన పూర్ణ సునిత పురిటినొప్పులతో డెలివరికి సిద్ధంగా ఉన్న విషయాన్ని మండలపరిధిలో ఉచిత సర్వీసు అందిస్తున్న మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్‌కు నిర్వాహకులకు ఎంపిడివో కుమార్ సమాచారం అందించడంతో వెంటనే వారు హుటాహుటిన గ్రామం నుండి సురక్షితంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో సంబంధిత బాధితులు, గ్రామస్తులు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్‌ను అభినందించారు.

## చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే

ఇనుగుర్తి, జూలై 27, ప్రభాతవార్త



మండల కేంద్రంనుండి మేచరాజుపెల్లికి వెళ్ళే రహదారి ఉన్న ఇనుగుర్తి గుంటి చెరువు కట్ట మత్తడి కోతకు గురికావడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హుటాహుటినా సంబందిత చెరువు కట్టవద్దకు అధికారులతో కలిసి చేరుకుని తక్షణమే తగు చర్యలు చేపట్టి,ప్రమాధంను నివారించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఆదేశాలమేరకు స్థానిక తహశీల్దార్ అబిదబి,స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తితో కలిసి గుంటి చెరువుతోపాటు బోనంకుంట కట్టలకు మరమత్తు పనును చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, పింగిలి శ్రీనివాస్, గండు నాగన్న,అయ్యగారిపల్లి సర్పంచ్ శోభన్, విఆర్ఏలు ఐలయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న ముసురు.. కూలుతున్న ఇల్లు

కోనరావుపేట,ప్రభాతవార్త

ఎడతెరపి లేకుండా కురుస్తున్న ముసురుకు ఇల్లు కూలిపోతున్నాయి. నిరాశ్రయులవుతున్న అధికారులు ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఆపదలో రాని అధికారులు,పాలకులు తమ సమస్యలు ఎప్పుడు పట్టించుకుంటారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలంలోని వలు గ్రామాల్లో కురుస్తున్న ముసురుతో ఇల్లు కూలిపోయాయి. సుద్దాలలో హద్దునూరి రాజేశం, కనగర్తిలో అండె లచ్చవ్వ, మరిమడ్ల గ్రామంలో మునిగంటి పద్మ, కడకుంట్ల నర్సయ్య, కటుకూరి మల్లవ్వ, అక్కనపల్లి మైసయ్య,ఇప్పుపూల సుమన్‌ల ఇల్లు కూలిపోయాయి. మరికొందరి ప్రహరీ గోడలు కూలిపోగా, పాక్షికంగా ఇల్లు కూలిపోయాయి.

# ఏడు బావుల జలపాతం సందర్శన నిషేధం

**గూడూరు సిఐ ఫణిధర్**

**గూడూరు, జూలై 27, ప్రభాతవార్త**

ఏజెన్సీలోని గంగారం మండలం సరిహద్దు అటవీ ప్రాంతంలో ఉన్న ఏడుబావుల జలపాత సందర్శనను తాత్కాలికంగా కొన్ని రోజుల పాటు నిలిపివేస్తున్నామని, దీనిని దృష్టిలో ఉంచుకొని సందర్శకులు ఎవరు కూడా ఇక్కడికి రావద్దని గూడూరు సిఐ ఫణిధర్ అన్నారు. ఈ మేరకు గురువారం కొత్తగూడ, గంగారం ఎస్ఐలు నగేష్, దిలీప్‌లతో కలిసి ఆయన ఎడుబావుల ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఒక హెచ్చరికల ప్లెక్సీ ని కూడా ఏర్పాటు చేసారు. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నపథ్యంలో జలపాతం ఉధృతి ఎక్కువగా ఉండడంతో పాటు అటు వెళ్లే రహదారులపై కాలువలు అడ్డుగా ప్రవహిస్తున్నందున ప్రయాణాలు చేయవద్దని కోరారు. ప్రస్తుతం ఏడు బావుల జలపాతం ప్రమాదకరంగా ఉన్నందున జలపాతం సందర్శనకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. పరిస్థితిని గమనించి సందర్శకులు పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు.



భీమునిపాదం జలపాతం సందర్శన...

మండలంలోని సీతానాగారం శివారు అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం ప్రాంతాన్ని కూడా గూడూరు సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు సంయుక్తంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఇక్కడ కూడా జలపాతం ఉధృతి ఎక్కువగా ఉన్న క్రమంలో సందర్శకులకు ఎవరికి కూడా అనుమతి లేదని తెలిపారు. రెండు రోజుల క్రితమే అటవీశాఖ అధికారులు భీమునిపాదం వెళ్లే మార్గంలో ఉన్న చెక్‌పోస్టు వద్ద గేట్లు మూసి వేసారు. అదేవిధంగా గూడూరు శివారులోని పాకాలవాగు కూడా వంతెనపై నుండి పొంగి ప్రవహిస్తుండడంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి వాగు సమీపంలోకి ఎవరు కూడా వెళ్లకుండా కట్టడి చేసారు. నర్సంపేట రోడ్డులోని మునలమ్మ బాడువా వరద నీటిలో చేపలు పడుతున్న వారిని పోలీసులు అక్కడి నుండి తరిమికొట్టారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలోని చక్రతండా సమీపంలో కూడా పాకాల వాగు వంతెన మీది నుండి ప్రవహించడంతో ఆ రోడ్డును మూసి వేసారు.




## అర్పనపల్లి వాగును సందర్శించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త**

భారీ వర్షాల నేపథ్యంలో ఉధృతంగా ప్రవహిస్తున్న మండలంలోని అర్పనపల్లి వాగును మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి గురువారం సందర్శించారు. వరదల పరిస్థితిని పరిశీలించేందుకు మండలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అర్పనపల్లి వాగు వద్దకు వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మద్ది దేవేందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న క్రమంలో ఎమ్మెల్యే ఆయనను కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి ఒలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, మండలపార్టీ అధ్యక్షుడు నజీరహ్మద్, కార్యదర్శి కమటం శ్రీను, మహేశ్వరాచారి, శ్రీనివాసరెడ్డి, యాకరాజ్యం, గోపి, వీరునాయక్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

## అలుగులు పోసిన అన్ని చెరువులు

**16.3 సెం.మీ. వర్షపాతం నమోదు**

**గూడూరు, జూలై 27, ప్రభాతవార్త**



కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మండలంలోని అన్ని చెరువులు, కుంటలు అలుగులు పోయడంతో సర్వత్రా జలమయంగా మారింది. గూడూరు, సీతానాగారం శివారుల్లో ఉన్న పెద్ద చెరువులైన కోడి చెరువు, చంద్రుని చెరువు, భీమునిపాదం చెరువులు బుధవారం అర్ధరాత్రి నుండే అలుగులు పోస్తున్నాయి. వీటికంటే ముందు దాదాపు అన్ని గ్రామాల్లోని చిన్నచెరువులు, కుంటలు అలుగులు పోయగా గురువారం తెల్లవారే సరికి పెద్ద చెరువులు కూడా అలుగులు పోయడంతో వరద నీటి ప్రవాహం ఉధృతమై పాకాల వాగు ఉధృతి కూడా పెరిగింది. దీంతో గూడూరు, దామరవంచ, గోవిందాపురం గ్రామాల శివారుల్లో వాగు వంతెనలపై నుండి పొంగి ప్రవహించింది. అనేక చోట్ల కాజ్‌వేలు కూడా పొంగి ప్రవహించాయి. దీంతో రాకపోకలు స్థంబించాయి. కొన్ని గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. కాగా వరదల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు అధికారులతో పాటు తహసిల్దార్ నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. కాగా గురువారం మండలంలో 16.3 సెంమీ వర్షపాతం నమోదైనట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు.

## గంగమ్మతల్లికి మహిళల పూజలు



**గూడూరు, జూలై 27, ప్రభాతవార్త**

రుతుపవనాల ప్రవేశం ఆలస్యమై గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, చెరువులు నిండు కుండల్లా తయారవడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం ప్రారంభం తర్వాత తొలిసారిగా చెరువులు అలుగులు పోయడం, వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో ఆ దృశ్యాలను చూసేందుకు తరలివస్తున్న మహిళలు గంగమ్మతల్లికి పసుపు కుంకుమలతో పూజలు చేస్తున్నారు. కొబ్బరికాయలు కొట్టి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గూడూరులోని పాకలవాగు గురువారం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పట్టణానికి చెందిన మహిళలు వాగును సందర్శించి కుల మతాలకు అతీతంగా వాగులో పసుపు, కుంకుమలు చల్లి మొక్కుకున్నారు.

## ఇళ్లు కూలిన వారికి స్వచ్ఛంద సంస్థల సాయం

**కేసముద్రం, జూలై 27, ప్రభాతవార్త**



ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో ఇళ్లు కూలిపోయిన పలువురికి రెడ్‌క్రాస్‌సొసైటీ, లయన్స్‌క్లబ్ మహబూబాబాద్ శాఖల ఆధ్వర్యంలో సాయమందించారు. ఈమేరకు ఆయా సంస్థల ప్రతినిధులు గురువారం పూసపల్లి గ్రామాన్ని సందర్శించి ఇళ్లు కూలిపోయిన భాధితులు మాద శ్రీను, కందుకూరు ఉప్పులమ్మ, నరికింటి లచ్చమ్మలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వాటర్‌ప్రూఫ్ ప్లాస్టిక్ కవర్లు అందజేయగా లయన్స్‌క్లబ్ వారు నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర కమిటి సభ్యుడు రవిచందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ నెహ్రూనాయక్, సభ్యులు గొర్రె వెంకన్న, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**గూడూరు, జూలై 27, ప్రభాతవార్త**

పంచాయతి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలనిన డిమాండ్ చేస్తూ గూడూరులో మండల పంచాయతి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 22వ రోజుకు చేరుకుంది. జోరు వాన కురుస్తున్నా తమ పట్టు వీడని కార్మికులు వర్షంలో తడుస్తూ కూడా సమ్మె శిబిరంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు. మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని జాతీయ రహదారిపై పంచాయతి కార్మికులు తమ సమ్మె శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. గురువారం నాటి సమ్మెలో జెఎసి నాయకులు బత్తుల వెంకటయ్య, ఎండి మొహినొద్దీన్, సత్యనారాయణ, వెంకటయ్య, కాసిం, రమేష్, వీరమల్లు, వెంకటస్వామి, ఎల్లమ్మ, సంతోష్, నవీన్‌లతో పాటు మండలంలోని 39 గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరులో వాహనాల నిలిపివేత

**గూడూరు, జూలై 27, ప్రభాతవార్త**

భారీ వర్షాల కారణంగా గూడూరు నుండి కేసముద్రం, నెక్కొండ మార్గంలో పట్టణ శివారులోని పాకాల వాగు వంతెనపై నుండి ప్రవహించడంతో పాటు మహబూబాబాద్ సమీపంలో మున్నేరు వాగు ఉధృతి పెరిగి రోడ్డు మీదికి రావడంతో అటువైపుగా వెళ్లే భారీ వాహనాలను పోలీసులు గూడూరులోనే నిలిపి వేసారు. గూడూరు దగ్గర వాగు ప్రవాహం బుధవారం రాత్రి నుండే ఉధృతి పెరిగి గురువారం రాత్రి వరకు కూడా అదే పరిస్థితి కొనసాగింది. అటువైపు ఎవరు వెళ్లకుడా పోలీసులు కాపలాగా ఉన్నారు. అదే విధంగా గూడూరు- మహబూబాబాద్ హైవే పై జమాండ్లపల్లి సమీపంలో కూడా మున్నేరు ఉధృతి పెరగడంతో ఈ మార్గంలో రాకపోకలను నియంత్రించారు. నర్సంపేట వైపు నుండి మహబూబాబాద్ వైపు వెళుతున్న పలు లారీలను పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా గూడూరులోనే గురువారం రాత్రి వరకు నిలిపివేసారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## –జిల్లా కలెక్టర్ శశాంక



**మరిపెడ, జూలై 27, ప్రభాతవార్త**

గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రాంతాలలోని ప్రజలను రక్షించేందుకు అధికారులు స్థానికంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారు ఆకేరువాగు ఉధృతిని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముంపు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు మిట్టప్రాంతాలకు చేరుకోవాలన్నారు. ఇంకో రెండు,మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాధం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్పా రోడ్లమీదకు రావొద్దన్నారు. పాత గొడలు, పూరిగుడిసెల్లో ఎవరు ఉండోద్దన్నారు. ఆకేరువాగు ఉధృతి రోజురోజుకు పెరిగిపోతున్నందున మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారం తండాలోకి వరదనీరు ప్రవేశించడంతో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా మండల అధికారులు తండావాసులను లచ్చతండా రైతువేధికలోకి చేర్పించి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ పరిశీలనలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, ఎంపిడివో కెలోతు దన్‌సింగ్, తహాశీల్దారు పిల్లి రాంప్రసాద్, మాజి ఎంపిపి వెంకన్న, సర్పంచ్ లక్ష్మిలక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

**జలదిగ్భందంతో ఉల్లెపల్లి గ్రామం:**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మరిపెడ మండలంలోని ఉల్లెపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు వద్ద వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు బంద్‌కావడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పరిశీలించారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా నీటి ఉధృతిని దాటు సహాసం చేయొద్దన్నారు. ఆయన వెంట సర్పంచ్ నాది కృష్ణ, నాయకులు వెంకన్న, శ్రీను, నర్సయ్య, రాము తదితరులు ఉన్నారు

# ఏజేన్సీలో రెడ్ అలర్ట్

**నేటి నుంచే మవోయిస్టు వారోత్సవాలు**

**అప్రమత్తం అయిన పోలీసులు**

**అడవిని జల్లెడ పడులున్న బలగాలు**

**మళ్ళి పట్టుకోసం మవోల ప్రయత్నం**

**టార్గెట్ వ్యక్తులు మైదానప్రాంతాలకి వెళ్ళలని సూచన**

**వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:**

మళ్ళి ఏజేన్సీలో అలజడి మెదలైంది ఈనెల 28 నుండి అగస్టు 3 వరకు అమరుల సంస్కరణ వారన్ని జరుపుకోవాలని తెలంగాణ మవోయిస్టుపార్టీ అధికార ప్రతినిధి జగన్ లేఖ విడుదల చేయడంతో ఏజేన్సీలోని పోలీస్ యంత్రాంగం అప్రమత్తం అయింది.వారోత్సా వాల నేపద్యంలో పట్టు సాధించేందుకు ఇటు పోలీసులు అటు మవోయిస్టులు ప్రయాత్నాలు మొదలుపెట్టారు వారోత్సా వాల సందర్భంగా ఏదైన అవంఛనీయ సంఘటనలకు మవోయిస్టులు పాల్పడవచ్చు అనే నిఘావర్గాల సమాచారంతో వారి కదలికలకు చెక్ పెట్టెందుకు ఇప్పటికే అడవిని కుంబింగ్ బలగాలు జల్లెడ పడుతూ టార్గెట్‌లో ఉన్న వ్యక్తులను,ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేసి మైదానప్రాంతాలకు వెళ్ళాలి అని నోటీసులు జారీ చేశారు.అదే విధంగా మవోయిస్టు సానుభూతిపరులపైన కన్నేసి వారి నుండి సాయం మవోస్టులకు అందకుండా నిలువరించడంలో ఇప్పటికే పోలీసులు పైచేయి సాధించారు.అలాగే మవోయిస్టులు షెల్టర్‌జోన్‌లగా ఉన్న ప్రాంతాలపై డేగ కన్నుతో నిఘా ఉంచి అనుమానిత ప్రాంతాలను నిషితంగా పరిశీలన చేస్తున్నారు.ఇప్పటికే ప్రధానమార్గాల్లో వాహన తనీఖీలు చేపడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.వారోత్సా వాల నేపద్యంలో ఏక్షణంలో ఏం జరుగుతుందో అని అటవీ గ్రామాల గిరిజనులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ముమ్మర తనీఖీలు చేస్తున్న పోలీసులు:**

ఒక పక్క ఏజేన్సీ వ్యాప్తంగా అధికంగా వర్షాలు కురుస్తుండంతో వాగులు,గోదావరి ఉగ్రరూపం దాల్చిన సమయం అయిన అసాంఘీక శక్తులకు ఎటువంటి చిన్న అవకాశం ఇవ్వకుడదు అనే ఉద్దేశ్యంతో సర్కిల్‌లో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిల్లో ప్రధానమార్గలపై నిఘా ఉంచి ముమ్మర వాహన తనీఖీలు చేపడుతున్నారు ఈతనిఖీల్లో అనుమానితుల వివరాలు సేకరిస్తు కోత్తగా వచ్చే వారిని విచారిస్తున్నారు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎక్కడిక్కడ నిఘాను పెంచి సిఆర్పీఎఫ్, ప్రత్యేక బలగాలతో అడవిని జల్లెడపడుతున్నారు. ప్రజాప్రతినిధులు అనుమతి లేకుండా మారుమాల ప్రాంతాలకు వెళ్ళకుండ అంక్షలు విధించి ఎస్పీ గాస్ అలం,ఓఎస్డీ అశోక్‌కుమార్,ఏఎస్పీ ఎస్ సంకీర్త్‌లు కలిసి ఇక్కడి పరిస్దితులపై ఏప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

**పట్టుకోసం మవోల ప్రయాత్నం:**

తెలంగాణలో గడ్డు పరిస్దితులను ఏదుర్కోంటున్న మవోలు మళ్ళి పట్టుకోసం ప్రయాత్నాలు చేస్తున్నప్పటికి వారిపై ఇప్పటికే పోలీసులు పైచేయి సాధించడంతో వారి కార్యకలపాలు,కార్యక్రమాలు అన్ని మొత్తం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంకే పరిమితం కావాల్సి వచ్చింది అడపాదడపా లేఖలు విడుదల చేయడం తప్పా పూర్తిగా ఏజేన్సీలో పట్టుకోల్పోయే స్దితికి చేరుకున్నారు దీంతో ఈవారోత్సా వాల్లో ఉనికి చాటుకునే ప్రయాత్నం చేయవచ్చు అని ఇప్పటికే నిఘా వర్గాలు అంచనవేశారు వారు కూడా ఆదిశగానే ప్రయాత్నలు చేసి పట్టునిలుపుకునే యత్నం చేయచ్చు ఇప్పటికే వారు విడుదల చేసిన లేఖల్లో వారోత్సా వాలు గ్రామగ్రామ జరుపుకోని విజయవంతం చేయాలని పిలునిచ్చారు.

**భయం గుప్పిట్లో గిరిజన గ్రామాలు:**

ఇప్పటికే వర్షాలు అధికంగా కురుస్తున్న నేపద్యంలో కోన్ని గ్రామాలు వాగులు ఉప్పోంగడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఇప్పుడు మవోల వారోత్సా వాలు మొదలౌడంతో ప్రతికారేచ్చతో ఉన్న మావోలు ఎటువంటి సంఘటనలకు పాల్పడుతారో ఎప్పుడ ఏం జరుగుతుందో అనే భయాందోళనలో ఉన్నారు ఒక ప్రక్క పోలీసులు,మరోప్రక్క మవోలు ఒకరిపై ఒకరు పైచేయి సాధించే ప్రయాత్నాల్లో గిరిజన గ్రామాలు ప్రజలు నలిగిపోతున్నారు.

# జలదిగ్బంధంలో జనగామ

## పొంగిపొర్లిన నాళాలు

## పలు కాలనీలకు రోడ్లకు రహదారులు మూసివేత

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గత రెండురోజులుగా జిల్లాకేంద్రంలో కురుస్తున్న వర్షాలకు జనగామ జిల్లాకేంద్రం మొత్తం జలమయంగా మారింది. ఈమేరకు బుధవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి జనగామ మార్కెట్‌రోడ్డులోగల జయశంకర్ నగర్, వీవర్స్ కాలనీ, చీటకోడూరు, మరిగడి వైపు రోడ్లుమూసివేయబడ్డాయి. అదేవిధంగా రంగప్పచెరువు అలుగుపోయడంతో కురుమవాడలోని శివారు ప్రాంతాలు హైదరాబాద్ రోడ్డులోగల జ్యోతినగర్, బాలాజీనగర్ ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల్లోనే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడగా స్థానిక అధికారులు దగ్గరుండి నీటిని పంపించే చర్యలు చేపట్టారు. దీంతో ఆయా ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇంటికి పరిమితం కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఏళ్లక్రితం చేపట్టిన డ్రైనేజీ నిర్మాణం ప్రస్తుతం పెరిగిన పట్టణ జనాభాకు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా అధికారులు ఆ దిశగా దృష్టిసారించడం లేదు. దీనికి తోడు నాలాల ఆక్రమణపై చర్యలు సైతం తీసుకోకపోవడమే ముంపునకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. అక్రమ నిర్మాణాతో వర్షాలు కురిసిన ప్రతీసారి సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరారు. జనగామ పట్టణంలోని పలు వార్డులరోడ్లు జలమయంతో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులుకు గువుతున్న పరిస్థితి ఏళ్లుగడస్తున్నా ఇదేతంతు లో ఉందని పరిస్థితి మారడంలేదని, ప్రతీసారి జలమయమైన వార్డులను అధికారులు, నాయకులు పర్యటించి పరామర్శలు చేయడం తప్ప సమస్యలు తీర్చేనాయకులే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వరదనీటి కాల్వల నిర్మాణం చేపట్టడంలో పాలకులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాకేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక మారుమూల ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని జిల్లా వాసులు పేర్కొంటున్నారు.



# రుద్రతాండవాన్ని తలపించిన మానుకోట

## భారీ వర్షాలకు అతలాకుతలమైన మానుకోట

## ప్రజలెవరు బయటకు రావొద్దు

## ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి



**మహబూబాబాద్, జూలై 27, ప్రభాతవార్త**

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు ఒక్కసారిగా పెరిగి రుద్రతాండవాన్ని తలపించడంతో జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయని ప్రజల ఎవరు అధైర్యపడొద్దని అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌లతో కలసి మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి మున్నేరువాగును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం కురిసిన వర్షాలు ఇప్పుడు కురువడంతో వరధ ప్రాంతాలలో భయానక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. జిల్లా నలుమూలల ఎటు చూసిన నీరు కనిపిస్తుందని చిన్నచిన్న కుంటలు సైతం చెరువులను తలపిస్తున్నాయన్నారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండి నివేదికలు అందించేందుకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, ఇరిగేషన్, ఫైర్ అధికారులకు విధులు కేటాయించి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. గత రాత్రి నుండి జిల్లా నలుమూలల పొంగుతున్న వాగుల వద్దకు స్వయంగా కలెక్టర్ వెళ్లి అక్కడి పరిస్థితిని చూసి బారికెట్‌లు ఏర్పాటు చేసి ముందస్తుగా రాకపోకలను నిలిపివేశారు. పట్టణంలోని వరద ముంపు ప్రాంతాలైన సిగ్నల్‌కాలనీ, ధర్మన్నకాలనీ, నిజాం చెరువు ప్రాంతాల్లో సందర్శించి అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎవరు ఆందోళన చెందరాదని సూచించారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని జిల్లా యంత్రాంగం అన్నిరకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, నీటిపారుదల అధికారులు సమ్మిరెడ్డి, తహాశీల్దార్లు ఇమ్మనియేల్, రమేష్, రామ్‌ప్రసాద్, ఎంపిడివో దన్‌సింగ్, చలపతిరావు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

## 15 రోజులలో 30 కోట్ల నష్టం

## ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు

**కోల్‌బెల్ట్, జూలై 27, ప్రభాతవార్త**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉపరితల గనులలో ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. సింగరేణి సీఎండీ, డైరెక్టర్‌ల ముందస్తు సలహాల మేరకు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు సూచనల ప్రకారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02, 03 గనులలో నీట మునిగే అవకాశం ఉన్న మోటార్లు, పంపులను తొలగించారు. దీంతో ఎటువంటి నష్టం జరగకుండా నిరోదించారు. కాగా రెండు ఉపరితల గనులలో రోజుకు 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 15 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నిర్ధేశించిన లక్ష్యం చేరుకోలేక పోయాయి. రోజుకు కనీసం 5 వేల టన్నుల ఉత్పత్తికి నష్టం జరుగగా ఇప్పటి వరకు సుమారు 30 కోట్ల ఉత్పత్తి నష్టం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వెల్లడించారు. మరో వారం రోజుల పాటు బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగనుందని, వర్ష ప్రభావం తగ్గితే ఉపరితల గనులలో నీటిని తోడే ప్రక్రియను వేగవంతం చేయటంతో పాటు ఉత్పత్తిని కొనసాగిస్తామని అన్నారు.

# బిజేపి మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడి రాజీనామా



**కాటారం, జూలై 27, ప్రభాతవార్త**

కాటారం బిజేపి పార్టీ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడి పదవికీ రాజీనామా చేస్తున్నట్లు ఎస్.కే వస్తాద్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. బిజేపి పార్టీ ముస్లీంలపై వ్యవహరిస్తున్న వ్యతిరేఖ విధానాలు నచ్చకనే పార్టీకి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు వస్తాద్ తెలిపారు. ఇది వరకే పార్టీలో అంతర్గతంగా రాజీనామా చేస్తానని తెలిపానని, అలాగే గత కొన్ని నెలలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నానని వెల్లడించారు. బహుజన వాదం జెండా నెత్తుకున్న మహజన సోషలిస్టు పార్టీకి తన మద్ధతు ఉంటుందని వస్తాద్ తెలిపారు.